జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 209 | హైదరాబాద్, మే 21 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



## తెలంగాణలో...
# వేడెక్కిన పాలిటిక్స్..!

హైదరాబాద్, మే 20, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ పాలిటిక్స్ మరింత వేడెక్కుతున్నాయి. ఇప్పటికే అధికార, విపక్షాల నేతల మధ్య మాటలు కోటలు దాటుతున్నాయి. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు విమర్శలు, ఆరోపణలతో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఒకరు ఒకరోజు మాట్లాడితే మర్నాటి వరకు కూడా ఆగకుండా అదే రోజు ప్రత్యర్థి మాటలను తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్నారు రాజకీయ నాయకులు. ఈక్రమంలో నెల రోజుల వ్యవధిలో జాతీయ పార్టీల అగ్రనేతలు తెలంగాణకు రావడంతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మే ఆరవ తేదీన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్, హైదరాబాద్ నగరాల్లో పర్యటించారు. వచ్చే ఎన్నికల దృష్ట్యా కొన్ని హామీలతో కూడిన వరంగల్ డిక్లరేషన్ అంశాలను బహిరంగ సభ వేదికగా వెల్లడించారు. రాహుల్ గాంధీ పర్యటన ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు పల్లె బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇటు తెలంగాణాలో అధికారాన్ని సాధిస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్న బీజేపీ కూడా మరింత దూకుడుగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నెల రోజుల వ్యవధిలో బీజేపీ( అగ్రనేతలు రాష్ట్రానికి రావడం కమలనాథుల దూకుడుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ఏప్రిల్ 14న టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్రలో పలువురు జాతీయ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మే 5వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించారు. మహబూబ్‌నగర్ జిల్లా(భూత్పూర్ సమీపంలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై సమర శంఖం పూరించారు. ఆయన వచ్చి వెళ్ళిన వారం రోజులకు అంటే మే 14వ తేదీన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్ర ముగింపు సభకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ వద్ద భారీ ఎత్తున నిర్వహించిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. కేసీఆర్‌ను ఎదుర్కొనేందుకు జాతీయ నేతలు రానవసరం లేదని, కేసీఆర్‌ను ఓడించేందుకు బండి సంజయ్ ఒక్కరే చాలన్నారు అమిత్ షా. నడ్డా, అమిత్ షా పర్యటనతో తెలంగాణ బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తింది. ఇదిలా కొనసాగుతుండగానే.. తెలంగాణకు ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాక ఖరారు (మిగతా 2లో..)

# హస్తినకు చేరిన సీఎం కేసీఆర్..

### జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఢిల్లీ చేరారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు. ఆయన వెంట పలువురు టీఆర్ఎస్ నేతలు కూడా ఉన్నారు. తన పర్యటనలో భాగంగా జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారు. రాజకీయ, ఆర్థిక, మీడియా రంగాలకు చెందిన ప్రముఖులతో భేటీ కానున్నారు. ఈ నెల 22న ఢిల్లీ నుంచి ఆయన చండీగఢ్ వెళ్తారు. రైతు ఉద్యమంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శిస్తారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేస్తారు.ఈ నెల 26న ఉదయం కేసీఆర్ బెంగళూరుకు వెళ్తారు. మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామిలతో భేటీ అవుతారు. మే 27న మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధికి వెళ్లి ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారేతో సమావేశమవుతారు. అక్కడ నుంచి షిర్డీకి వెళ్లి సాయిబాబాను దర్శించుకుంటారు. అనంతరం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

## హస్తినలో ఆత్మగౌరవ ప్రతీకగా టీఆర్ఎస్ భవన్ నిర్మాణం

### నిర్మాణ పనుల ప్రారంభంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎంపీ నామ



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఢిల్లీ నడి బొడ్డున తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీకగా నిలిచే టిఆర్ఎస్ భవన్ నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో టి.ఆర్.ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. పార్టీ భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల అనుమతులు తీసుకోవటంతో పాటు శుక్రవారం ఢిల్లీలో లాంఛనంగా భవన్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. సీఎం కేసీఆర్ విధించిన నిర్ణీత గడువులోగా టిఆర్ఎస్ భవన్ నిర్మాణం పూర్తవుతుందని ఎంపీ నామ నాగేశ్వర రావు ఆశాభావం వ్యక్తం చేయటంతో పాటు నిర్మాణ కంపెనీతో జరిగిన సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.



## దళితున్ని చితక్కొట్టిన సీఐపై విచారణకు ఆదేశం

హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: ఫ్లెక్సీ చించివేత వివాదంలో ఇటీవల దళిత యువకుడు శ్రీనివాస్ పై దాడి చేసిన కేశంపేట్ పోలీసుల వైఖరిపై శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి విచారణకు ఆదేశించారు. మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని షాద్ నగర్ ఏసీపీ కుశాల్కర్ ను ఆదేశించారు. ఈ విషయంపై ఇటీవల టీ-పీసీసీ సెల్ చైర్మన్ నగరి గారి ప్రీతం, వైస్ చైర్మన్ నరేందర్ బాధితుడు శ్రీనివాస్ తో కలిసి డీసీపీ జగదీశ్వర్ రెడ్డిని కలిశారు. అకారణంగా శ్రీనివాస్ ను కొట్టిన కేశంపేట్ సీఐని సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయం దగ్గర ఆందోళన చేపడతామన్నారు పీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నగరి గారి ప్రీతం.

# మధ్యంతర ఆదేశాలు మాత్రం కొనసాగుతాయి

### జ్ఞాన్‌వాపి మసీదు కేసు.. సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: జ్ఞాన్ వాపి మసీదు కేసు విచారణను వారణాసి జిల్లా జడ్జికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది సుప్రీంకోర్టు. యూపీ జ్యుడీషియల్ సర్వీసెస్ కు చెందిన అనుభవజ్ఞుడైన న్యాయవాది ఈ కేసులు విచారించాలని ఆదేశించింది. జ్ఞాన్ వాపి మసీదుకు సంబంధించి.. కమిటీ వేసిన పిటిషన్ పై విచారణను జూలై రెండో వారానికి వాయిదా వేసింది. జిల్లా జడ్జి ఈ కేసును విచారణ జరిపితే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది జస్టిస్ చంద్రచూడ్ బెంచ్. 20 - 25ఏళ్ల అనుభవమున్న వారణాజి జిల్లా జడ్జికి విచారణ బాధ్యతలు అప్పగిస్తామని చెప్పింది. ఆయన నిర్ణయించేంత వరకు హిందూవుల ప్రార్థనలకు అనుమతిపై నిర్ణయం తీసుకోలేమని చెప్పింది సుప్రీంకోర్టు. అప్పటివరకు శివలింగం రక్షణకు.. ఈనెల 17న ఇచ్చిన ఉత్తర్వులే అమలవుతాయని స్పష్టం చేసింది. జ్ఞాన్ వాపి మసీదులో ముస్లింల ప్రార్థనలు కొనసాగుతాయని చెప్పింది సుప్రీంకోర్టు. వీడియో గ్రాఫిక్ సర్వేకు ఆదేశిస్తూ వారణాసి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అంజుమన్ ఇంతెజామియా మసాజిద్ కమిటీ వేసిన పిటిషన్ పై విచారించింది. జ్ఞాన్ వాపి సర్వే కమిటీ రిపోర్టుపై పత్రికలకు లీకులు ఇవ్వొద్దని ఆదేశించింది. జడ్జి మాత్రమే నివేదికను తెరుస్తారని స్పష్టం చేసింది అత్యున్నత న్యాయస్థానం. శాంతిని నెలకొల్పాలన్నదే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది కోర్టు. దేవాలయ శిథిలాలపై మసీదు నిర్మించారని హిందూ సంఘాల తరపు న్యాయవాది వాదించారు. అయితే 5వందల ఏళ్ల నాటి చరిత్రను, ఆనవాళ్లను మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు అంజుమన్ ఇంతెజామియా మసాజిద్ కమిటీ తరపు న్యాయవాది. మసీదు పరిసరాల్లో ఉన్నది శివలింగం కాదని.. వాటర్ ఫౌంటెయిన్ మాత్రమేనన్నారు సీనియర్ లాయర్ హుజెఫా అహ్మదీ. శివలింగం రక్షణ.. మధ్యంతర ఉత్తర్వుల కంటిన్యూపై సుప్రీం ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు హిందూ సంఘాల లాయర్ విష్ణు జైన్.




## బిజెపి ప్రపంచంలోనే పెద్ద పార్టీ

### రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్



పూణె (మహారాష్ట్ర): బీజేపీ దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అన్నారు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్. కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించినా పేదరికం, నిరుద్యోగం లాంటి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మోడీ వచ్చాక ఒక్కొక్కటి సమస్యలు కొలిక్కి వస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ కు గౌరవం పెరిగిందన్నారు. బయటి దేశాల నుంచి రక్షణ ఆయుధాల కొనుగోలు తగ్గాయన్నారు. మహారాష్ట్రలోని పూణెలో బీజేపీ కార్యకర్తల (మిగతా 2లో..)

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇట్లుండాలే!

### తప్పుడు చలానా వేశాం, దయచేసి క్షమించండి..



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: "తెలంగాణ ట్రాఫిక్ పోలీసులంటేనే జనాలకు చిర్రెత్తుకొస్తుంది. అన్నీ ఉన్నా.. వాహనదారులతో సఖ్యంగా వ్యవహరించరని, చాలా కఠినంగా ఉంటారని ప్రచారంలో ఉంది. అయినదానికి, కానిదానికి ఫొటోలు కొట్టి, ఫైన్లు వేస్తారని చాలామంది అసహ్యించుకుంటారు. కనీసం చివరికి క్షమాపణ కూడా చెప్పకుండా వెళ్తారని చీదరించుకుంటారు. ఇట్లాంటి ఘటనలు హైదరాబాద్ సిటీలో అయితే మస్తు జరుగుతుంటాయి. (మిగతా 2లో..)

# కాంగ్రెస్ 'రైతు రచ్చ బండ'కు అంతా రెడీ..

### వరంగల్ డిక్లరేషన్‌తో జనాల్లోకి..




హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: రైతు రచ్చబండ ' కార్యక్రమంతో శనివారం నుంచి వచ్చే నెల జూన్ 21 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లనుంది. వరంగల్ రైతు సంఘర్షణ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను విస్తృతంగా జనంలోకి తీసుకుపోనున్నారు. ప్రతి గ్రామంలో రచ్చబండ ను నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు చేయనున్న పనులను కరపత్రాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రైతులకు వివరించనున్నారు. ఈ రైతు రచ్చబండ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమ నేత, ప్రొఫెసర్ జయంశకర్ సొంత గ్రామం హన్మకొండ జిల్లా, పరకాల నియోజక వర్గంలోని ఆత్మకూరు మండలం అక్కంపేటలో టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రారంభించానున్నారు. మిగతా నాయకులు కూడా వారి సొంత నియోజక వర్గాల్లోని వివిధ గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు హాజరుకానున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రియాశీలకంగా వ్యవహారించనున్నారు. టీ పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన పార్లమెంట్ పరిధిలోని (మిగతా 2లో..)

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇట్లుండాలే!

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దగ్గర అయితే.. దాదాపు నలుగురైదురు ట్రాఫిక్ కానిస్టేబుళ్లు సాయంత్రం అయ్యిందంటే ఇక దండుకోవడానికి బైలెల్లినట్టు చేతిలో కెమెరా, ఓ ట్యాబ్ పట్టుకుని.. వచ్చిన బండిని వచ్చినట్టు ఆపుతూ వాహనదారులను ఇరిటేట్ చేస్తుంటారు" ఇవి సామాన్య జనం నుంచి వినిపించే మాటలు..కానీ.. ఢిల్లీలో సీన్ కాస్త రివర్స్ అయ్యింది. కారు నడుపుతుండగా ఓ యజమాని హెల్మెట్ పెట్టుకోలేదని ట్రాఫిక్ పోలీస్ ఫొటో తీశారు. జరిమానా కూడా వేశారు. ఆ తర్వాత ఆ తప్పు తెలుసుకున్న సదురు ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆ కారు యజమానికి క్షమాపణలు చెప్పారు. ఇలా అనుకోకుండా జరిగిందని, టెక్నికల్ లోపం వల్లే ఇలా చేయాల్సి వచ్చిందని వివరణ కూడా ఇచ్చారు. "కారు నడుపుతుండగా హెల్మెట్ పెట్టుకోలేదని జరిమానా విధించాం. ఇది పొరపాటు. ఈ చలాన్ తప్పుగా జారీచేశారు. సాంకేతికత లోపంగానే ఇలా జరిగింది. ఇప్పుడు దాన్ని సరిదిద్దాం. క్షమాపణలు చెబుతున్నాం. అత్యాధునిక పరిజ్ఞానంతో ఇలాంటి లోపాలను అధిగమించే ప్రయత్నాలు చేస్తున్నాం" అని ట్విట్టర్ వేదికగా ఢిల్లీ పోలీసులు ఈ ఇన్సిడెంట్‌పై వివరణ కూడా ఇచ్చారు. దీంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇట్లుండాలే కానీ, ఇరిటేట్ చేస్తూ.. దోపిడీకి వచ్చిన వారిలా వ్యవహరించొద్దని కొంతమంది వాహనదారులు కామెంట్స్ చేస్తున్నారు.

## కొండగట్టు ఆంజనేయ క్షేత్రాన్ని అభివృద్ధి పరచండి: పొల్సాని సుగుణాకర్ రావు

కరీంనగర్, మే 20 ప్రజాపాలన ప్రతినిధి :కొండగట్టు ఆంజనేయ దేవాలయం తెలంగాణలో ప్రముఖ ఆంజనేయ క్షేత్రం. భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు విశ్వసిస్తారని, భక్తులకు అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనికొండగట్టు ఆంజనేయ దేవాలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు పొల్సాని సుగుణాకర్ రావు అన్నారు.కరీంనగర్ లో విలేకరుల తో మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ దేవాలయాన్ని అన్ని విధాల వృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. . ప్రతిరోజు వేలాది భక్తులు, ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని,ఈ లెక్కన దాదాపు 20 కోట్ల రూపాయలు భక్తులు దేవునికి చెల్లించుకుంటారన్నారు.. ఇంతటి ప్రాముఖ్య గల ఈ క్షేత్రంలో కనీస అవసరాలు లేని కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారన్నారు. తాగు దామంటే నీరు లేక, ఉందామంటే వసతి లేక రోజుల తరబడి స్వామి వారి సన్నిధిలో ఉండే భక్తుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. పరిశుభ్రత లేక వ్యాధిగ్రస్తులయ్యే అవకాశం ఉందన్నారు. పవిత్ర మాలధారులు మాల విరమణ సమయంలో ఇబ్బందికి గురి అవుతున్నారని, అలాగే దేవాలయాన్ని అనుకొని వందలాది ఎకరాల ప్రభుత్వ స్థలం కలదు. అట్టి స్థలాన్ని కేటాయించి కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని అభివృద్ధి పరచాలని గత ఐదు సంవత్సరాలుగా మేము విజ్ఞాపనలను, భజనలు, మౌన ప్రదర్శన ద్వారా కోరినప్పటికీ పాలకులకు చెవికెక్కడం లేదని ఆరోపించారు. కొండగట్టు క్షేత్రానికి నిధులు కేటాయించి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పం పాలకులకు కలగజేయాలన్ని ఉద్దేశంతో రేపటి నుండి ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు "శ్రీరామ నామజపం, సుదర్శన యాగం కొండగట్టులో చేయతలపెట్టామన్నారు. ఈయాగంలో అధిక సంఖ్యలో పాల్గొని కొండగట్టు క్షేత్ర అభివృద్ధికి మీ సంఘీభావాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆంజనేయ దేవాలయం రక్షణ సమితి సభ్యులు లింగంపల్లి శంకర్, దుర్గం మారుతి, పెండ్యాల సాయి కృష్ణ రెడ్డి,బేతి మహేందర్ రెడ్డి, కామారపు నరహరి, కూరగాయల తిరుపతి, బాశం కుమార్, వడ్డేపల్లి సుమన్, మరియు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాసంఘాల నాయకులు

బోనకల్, మే 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోనిరావినూతల గ్రామానికి చెందిన మంద కృష్ణయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ప్రజా సంఘాల నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, దొండపాటి సత్య నారాయణ, జోయినబోయిన గురవయ్య, ఎర్రగాని నాగరాజు,, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, ఎంపిటిసి కందిమళ్ళ రాధ , వార్డు మెంబర్ మంద కోటేశ్వరి, ఆర్.ఎం.పి అసోసియేషన్ జిల్లా నాయకులు కొంగర గోపి ,టీయస్ యుటియఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, గొర్రె కాపురుల సంఘం నాయకులు మందావీరభద్రం, డివైఎఫ్ఐ నాయకులు కొండ అవినాష్ పాల్గొన్నారు.

## రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో ఆధ్వర్యంలో కళాబృందాల ఎంపిక హైదరాబాద్ సంచాలకులు శృతి పాటిల్

మంచిర్యాల బ్యూరో, మే20, ప్రజాపాలన :కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో, హైదరబాద్ కార్యాలయం ఎంపానల్మెంట్ నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలోని సాంస్కృతిక బృందాలు, కళాకారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు హైదరబాద్ సంచాలకులు శృతి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. నాటిక, నృత్య నాటిక, వీధి నాటకాలు, ఫ్లాప్ మాబ్, కాంపొసిట్ బృందాలు, జానపద, సాంప్రదాయ, పౌరాణిక కళలు, మ్యాజిక్, తోలుబొమ్మలాటలు, ఒగ్గుకథ, యక్షగానం, చిందు యక్షగానం, కోయ, ధింస, గోండు, లంబాడ తదితర కళారూపాలు ప్రదర్శించగల తెలంగాణ రాష్ట్రానికి చెందిన కళాకారులు, గాయకులు, సంగీత కళాకారులు, శాస్త్రీయ నృత్య కళాకారులు కూచిపూడి, భరత నాట్యం) దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 14వ తేదీలోగా రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో, హైదరాబాద్కు అందజేయాలని తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆమోదించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, సంబంధిత పూర్తి సమాచారం www.davp.nic.in వెబ్సైట్లోను, తాజా 'ఎంప్లాయ్మెంట్ న్యూస్' లో అందుబాటులో వుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా రీజనల్ ఔట్ రీచ్ బ్యూరో విభాగాలు కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్యం, సంక్షేమం వంటి వివిధ అంశాలపై స్థానిక కళాకారులచే కళారూపాల ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తాయని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన కళాకారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వైకుంఠధామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, మే20, ప్రజాపాలన :జిల్లాలో వైకుంఠధామాలకు విద్యుచ్ఛక్తి, నీరు, మౌళిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయం లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని 311 గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠధామాలకు విద్యుత్ సరఫరా, నీటి సౌకర్యాల పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా 100 మీటర్ల లోపు ఉన్న వాటికి ఉచిత కనెక్షన్ ఇవ్వాలని, 100 మీటర్ల పైబడిన వాటికి సంబంధిత రుసుము చెల్లించి త్వరితగతిన కనెక్షన్ ఇవ్వాలని అన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా వంటశాల, మూత్రశాలలు, ప్రహరీగోడల పనులు జూన్ మాసంలో పాఠశాలల ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. క్రీడా ప్రాంగణానికి ఒక ఎకరం భూమి చొప్పున మండలంలో 2 ఏర్పాటు చేయాలని, జిల్లాలో 16 మండలాలకు 32 ఎకరాల భూమిని గుర్తించి గ్రౌండింగ్. చదును చేయడం, పిచ్చిమొక్కల తొలగింపు, స్వాగత తోరణాల ఏర్పాటు పనులు తక్షణమే ప్రారంభించాలని, జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖోఖో, వాలీబాల్, బాస్కెట్బాల్ వంటి క్రీడలకు అవసరమగు సామాగ్రి, పరికరాలు ప్రభుత్వ పరంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, పంచాయతీరాజ్ ఈ. ఈ. జాదవ్ ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 'రైతు రచ్చ బండ'కు అంతా రెడీ..

(మొదటి పేజీ తరువాయి)

పలు గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాలకు హాజరుకానున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా నెల రోజులకు సంబంధించి కార్యక్రమ షెడ్యూల్‌ను విడుదల చేశారు. రోజుకు రెండు, మూడు గ్రామాల చొప్పున పర్యటించే విధంగా కార్యక్రమం సిద్ధం చేశారు. భువగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏ గ్రామానికి సమయమిస్తారో అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య ఇప్పటికే రైతు రచ్చబండతో పాటు ఇతర సామాజిక అంశాలపై నిత్యం ప్రజల్లోనే ఉంటూ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో రచ్చబండను ప్రారంభించనున్నారు. మిగతా నియోజక వర్గాల్లోనూ ప్రతి నాయకుడు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే పార్టీకి మరింత లాభం చేకూరుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ గత కొన్ని నెలలుగా ఆందోల్ నియోజక వర్గంలోనే తిష్ట వేసి పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్‌లో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, షబ్బీర్‌అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు ఇప్పటికే గ్రామాల్లోకి వెళ్లారు. నెల రోజుల పాటు నిర్వహించే ఈ రైతు రచ్చబండ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరించడమే కాకుండా.. రైతు సెంటిమెంట్‌తో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనలో కాంగ్రెస్ నేతలున్నారు.

## రాత్రి వేలల్లో వేసవి క్రీడ శిబిరం



జన్నారం రూరల్, మే 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలము పొనకల్ గ్రామ పంచాయతీలో జిల్లా యువజన సంక్షేమ శాఖ సహకారంతో స్నేహ యూత్ ఆధ్వర్యంలో సమ్మర్ వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్ శుక్రవారం ప్రారభించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని వృధా చేయకుండా క్రీడల పైన దృష్టి పెట్టాలని పిల్లలకు, యువతకు అయన సూచించారు, ఈ శిబిరన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం కలిపించన జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, స్నేహ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో దుమల్ల రమేష్, రాయమల్లు, నరపాక శ్రీనివాస్, సుధాకర్, రాయనర్స్, లింగన్న, ప్రవీణ్, శివ, అరుణ్, ఎనోష, ఉదయ్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రపంచంలోనే పెద్ద పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో మాట్లాడారు రాజ్ నాథ్ సింగ్. అలాగే పూణేలోని డాక్టర్ డివై పాటిల్ విద్యాపీఠ్ విద్యార్థుల 13వ స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు.

కొత్త టెక్నాలజీ రూపొందించి ఆవిష్కరించాలి

'ఆత్మనిర్భర్ భారత్' సాధించేందుకు యువత కొత్త టెక్నాలజీలను రూపొందించాలని, ఆవిష్కరిం చాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. భారతదేశం తన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా ఉండాలని భావిస్తున్నామని.. దేశీయ రక్షణ కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టి సారించిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏ దేశానికైనా యువతే అతిపెద్ద బలం, ఉత్ప్రేరకం మాత్రమే కాదు మార్పునకు మూలం అని ఆయన అభివర్ణించారు.ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని దానిని అవకాశంగా మార్చుకునే సత్తా యువతకు ఉంది. వారు కొత్త టెక్నాలజీలను కనుగొని, కొత్త కంపెనీలు %డ% పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేయగల సామర్థ్యాన్ని మన యువత కలిగి ఉన్నారని అన్నారు. యువతపై తమ ప్రభుత్వానికి చాలా నమ్మకం ఉందని, అందుకే యువత పురోగతితో పాటు దేశ సమగ్రాభివృద్ధికి భరోసా కల్పించడానికి యువతకు పుష్కలమైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి





బోనకల్, మే 20 ప్రజా పాలన ప్రతినిధి: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శుక్రవారం బోనకల్ మండలంలో పర్యటించారు. ముందుగా బోనకల్ గ్రామంలో రవితేజ, ప్రత్యూష నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం రావినూతల గ్రామంలో గుగులోతు రాములు కుమార్తె నాగలక్ష్మి, రాకేష్ దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు సమర్పించి నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చిన్న బీరవెల్లి గ్రామంలో నూతన వరుడు జగదీష్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసుమధు, బోనకల్ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, ఉమ్మినేని కృష్ణ, తమ్మారపు బ్రహ్మయ్య, కన్నేటి సురేష్, బండి వెంకటేశ్వర్లు, బోయినపల్లి మురళి, బీరెల్లి కృష్ణ, బీరెల్లి వాసు, నవరత్నం రెడ్డి, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఏసు పోగు యలియేలు, కృష్ణ, కొమ్మినేని కృష్ణ, సంద్ర వెంకట రావు, సంద్ర కృష్ణ, తోటకూర వెంకటేశ్వర్లు, కోయినేని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో... వేడెక్కిన పాలిటిక్స్..!

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో కమలం పార్టీలో మరింత ఉత్సాహం వ్యక్తమవుతోంది. నిజానికి మోదీఅధికారిక పర్యటనకు వస్తున్నారు. ఆయన రాక పార్టీ పరంగా కాదు. మే 26న మోదీ రానున్న నేపథ్యంలో దానిలో పార్టీ కార్యక్రమాలను జోడస్తారా అన్నదింకా తేలలేదు. కానీ అవకాశమైతే వుంది. మే 26న హైదరాబాద్ రానున్న ప్రధాని.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రధాని రాకను పార్టీ పరంగానూ వాడుకునేందుకు తెలంగాణ బీజేపీ నేతలు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇలా ఒక్క మే నెలలోనే ముగ్గురు జాతీయ నేతలు అది కూడా అగ్ర నేతల రాక తెలంగాణ బీజేపీలో కదనోత్సాహాన్ని నింపుతోంది.తెలంగాణ రాజకీయాల్లో మూడు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పరిస్థితి ఏర్పడింది. మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి చక్రం తిప్పుతూ వ్యూహాలు రచిస్తుంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఎప్పుడో అధికారంలోకి రావాల్సిన వాళ్ళమంటూ కేసీఆర్ ప్రభుత్వ తప్పిదాలే హైలైట్‌గా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గత ఎన్నికల్లో కేవలం ఒక్కటంటే ఒక్క ఎమ్మెల్యే (రాజాసింగ్)ని గెలిపించుకున్న భారతీయ జనతా పార్టీ ఆ తర్వాత కాలంలో జరిగిన ఉప ఎన్నికల్లో సాధించిన విజయోత్సాహంతోను, జాతీయస్థాయిలో పెరిగిన నరేంద్ర మోదీ చరిష్మాతోను తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ముందుగా చెప్పుకోవాలంటే అధికార టీఆర్ఎస్ గురించే చెప్పుకోవాలి. జాతీయ స్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టి.. మోదీకి వ్యతిరేకంగా లైక్ మైండెడ్ పీపుల్‌ని ఒక్కటి చేయాలని చూస్తున్న కేసీఆర్.. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఇన్‌పుట్స్ ఆధారంగా వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. జాతీయాంశాలపై ఒక డ్రాఫ్ట రూపొందించేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, జాతీయాంశాలపై పట్టున్న వారిని ఇటు హైదరాబాద్ ప్రగతి భవన్‌కు, అటు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు పిలిపించుకుని సుదీర్ఘంగా మంతనాలు కొనసాగిస్తున్నారు. వారి అభిప్రాయాలతో పాయింట్లను సిద్ధం చేసుకుంటున్నారు. అదేసమయంలో జాతీయ స్థాయిలో బీజేపీని ఇరకాటంలో పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. గత సంవత్సరం వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘంగా జరిగిన రైతు సమాఖ్య ఆందోళనలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు వెళుతున్నారు. ఒక్కో మృతుని కుటుంబానికి మూడు లక్షల రూపాయలను కేసీఆర్.. తెలంగాణ ప్రభుత్వం తరపున అందించబోతున్నారు. కేసీఆర్ జాతీయాంశాలపై దృష్టి సారించిన నేపథ్యంలో.. తెలంగాణ పాలిటిక్స్‌కు సెంటర్‌గా మారిన మంత్రి కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీ నేతలను ఓ ఆటాడుకుంటున్నారు. పదునైన పదజాలంతో రెండు పార్టీల నేతలను చీల్చి చెండాడుతున్నారు. కొన్ని సార్లు ఆయన ప్రయోగిస్తున్న పదజాలం సోషల్ మీడియాలో విమర్శల పాలవుతున్నా.. తగ్గేదేలే అంటున్నారు కేటీఆర్. తాజాగా ఆయన దావోస్ సదస్సులో పాల్గొనేందుకు విదేశీ పర్యటనకు వెళ్ళడంతో తెలంగాణలో ఆరోపణల పర్వానికి కాస్త బ్రేక్ పడింది.ఇక రేవంత్ రెడ్డి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత యాక్టివేట్ అయిన సంగతి తెలిసిందే. ప్రజా సమస్యలపై పోరాటం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి.. తనదైన శైలిలో వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నారు. అదేసమయంలో పార్టీలోకి కొత్త నేతలను ఆహ్వానిస్తున్నారు. ముఖ్యంగా అధికార టీఆర్ఎస్ పార్టీలో అసంతృప్త నేతలకు గాలవేస్తున్నారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు కుటుంబాన్ని మే 19న న్యూఢిల్లీలో అగ్రనేత ప్రియాంక గాంధీ వధేరా సమక్షంగా కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. మే 6వ తేదీన రాహుల్ గాంధీ ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు టీపీసీసీ కార్యాచరణ రూపొందించింది. ముఖ్య నేతలంతా పల్లెబాట పట్టాలని టీపీసీసీ ఆదేశించింది. వరంగల్ వేదికగా రాహుల్ గాంధీ చేసిన హెచ్చరిక కూడా టీ.కాంగ్రెస్ నేతల్లో కదలిక తీసుకువచ్చింది. పార్టీ కార్యాలయాల్లో వుండే వారికి కాదు.. ప్రజల్లో వుండేవారికే పార్టీ టిక్కెట్లంటూ రాహుల్ గాంధీ ఓరుగల్లులో ప్రకటించారు. దాంతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ టిక్కెట్లు ఆశిస్తున్న నేతలిపుడు పల్లె బాటపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఓవైపు వరంగల్ డిక్లరేషన్ అంశాలు.. మరోవైపు కేసీఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేసేందుకు టీపీసీసీ సిద్ధమైంది. ఇందుకు కావాల్సిన స్టడీ మెటీరియల్ పార్టీ నేతలకు పంపిణీ చేస్తున్నారు గాంధీ భవన్ వర్గాలు.ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత పేలవమైన ప్రదర్శన చేసిన భారతీయ జనతా పార్టీ ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల విజయాలిచ్చిన ఉత్సాహంతో దూకుడు పెంచారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా బండి సంజయ్ ఎంపిక అయిన తర్వాత పార్టీ వర్గాలను నిత్యం ఏదో ఒక కార్యక్రమం పేరిట పరుగులు పెట్టిస్తున్నారు. ఓవైపు బండి సంజయ్ క్యాంపు.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్యాంపు.. తెలంగాణ రాజకీయాల్లో చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరికెవరు తీసిపోమన్నట్లుగా ఈ రెండు క్యాంపుల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇటీవల రెండో విడత ప్రజా సంగ్రామ పాద యాత్రను ముగించుకున్న బండి సంజయ్ అదే దూకుడుగా మరిన్ని కార్యక్రమాలకు కార్యాచరణ చేస్తున్నారు. నడ్డా, అమిత్ షాల రాక తర్వాత వచ్చే మూడు నెలల కార్యక్రమాల రూపకల్పనకు కమల నాథులు సమాయత్తమయ్యారు. ఈ నేపథ్యంలో అనుకోకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ రానుండడంతో దానికి పొలిటికల్ మైలేజీకి వాడుకునేందుకు బండి సంజయ్, కిషన్ రెడ్డి ప్రయత్నాలు మొదలు పెట్టారు. వీలైతే పార్టీ కార్యాలయానికి మోదీని రప్పించి, సమావేశంతో కీలక నేతలకు దిశానిర్దేశం ఇప్పించాలని అనుకుంటున్నట్లు సమాచారం. లేని పక్షంగా ఎయిర్ పోర్టులోనే రాష్ట్ర స్థాయి నేతలు, జిల్లాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి మోదీతో గైడ్‌లైన్స్ ఇప్పించాలనుకుంటున్నారని బీజేపీ కార్యాలయ వర్గాలంటున్నాయి. ఏది ఏమైనా మోదీ కూడా తన హైదరాబాద్ పర్యటనలో పార్టీకి కాస్త సమయమిచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకునేలా తెలంగాణ కమలం నేతలు వ్యూహారచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

## అభివృద్ధి కార్యక్రమాల ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత



బెల్లంపల్లి మే 20 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనితీరును, శుక్రవారం బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1వ వార్డు కన్నాల బస్తీలోని నర్సరీని మరియు పార్క్ నిర్మాణ పనులను, మరియు 4 వ వార్డు లోని పోచమ్మ చెరువు కట్ట పైన ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను, కొత్తగా నిర్మాణమైన చిల్డ్రెన్ పార్క్ ను, 7వ వార్డు లోని ఆట స్థలం కొరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ జంపాల రజిత , ఏ ఇ, సందీప్ ఒకటవ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత, 4వ వార్డు కౌన్సిలర్ ఆస్మా షేక్ , 7వ వార్డు కౌన్సిలర్ సముద్రాల లావణ్య , పలువురు టిఆర్ఎస్ నాయకులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు వెలుగులు నింపేందుకే దళిత బంధు పథకం

**ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్**




జన్నారం రూరల్, మే 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెం గ్రామంలో మంజూరైన దళిత బంధు పథకం ద్వారా మంజూరైన వాహనాలను లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టారని ఈ పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని అమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కేసీఆర్ చేసిన సంకల్పం రాష్ట్ర దళితలకు సాకారమవుతుందని తెలిపారని దళిత బంధు పథకం నిరంతరం దళితలకు మెలుచేస్తుందని పేర్కొన్నారు, ఈ కార్యాక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## మండలంలో పెంబి జడ్పీటీసీ జాను భాయ్ పర్యటన



జన్నారం రూరల్, మే 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో నిర్మల్ జిల్లా పెంబి జడ్పీటీసీ జాను భాయ్ పర్యటించడం జరిగిందని మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు గోలి చందు అన్నారు, శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జన్నారం మండలం బిజెపి నాయకులుతో కలిసి భవిష్యత్తులో బిజెపి కార్యాచరణ అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలని సమస్యలు గురించి వివరించారు, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో అధికార పార్టీ వాళ్ళు రైతులకు చేస్తున్న మోసాలను తెలియజేశారు, యాసంగి వరి పంట చేతికివచ్చే సమయానికి ఈదురుగాలుల వర్షం వలన రైతులు పండించిన వరి దాన్యం అమ్ముకోడానికి కోనుగోలు కేంద్రలలో పోసుకున్న దాన్యం కుప్పలు నీళ్ళల్లో తడిసి గాలికి కొట్టుకు పోయి ఎంతగానో నష్టపోతున్నారు, వరి దాన్యం తూకంలో ఎక్కువ తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని మండల నాయకులను అమె తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోలి చందు, పెంబి జడ్పీటీసీ జాను భాయ్, నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం, బిజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్, బిజేవైఎం జిల్లా నాయకులు కొండ పల్లి మహేష్ చిట్టిబాబు, ఐటీసెల్ కన్వీనర్, బురగడ్డ జగన్, బూత్ అధ్యక్షుడు, జక్కుల సురేష్, కార్యాదర్శి గంగమల్లుయాదవ్, మం"మాజీ అధ్యక్షుడు వీరచారి, పాల్గొన్నారు.

## పేరుకు పెద్ద ఆసుపత్రి అందుబాటులో లేని మధుమేహం మాత్రలు



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్య శాలలో గత 3 నుండి 4 నెలలుగా మధుమేహం రోగులకు అందించే మాత్రలు (మెట్ ఫార్మిన్) అందుబాటులో లేక రోగులకు బయట కొనాలి అంటే 150 నుండి 200 రూపాయలు అవుతుంది. దీని వల్ల పేదలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మోడల్ ఆస్పత్రిగా చెప్పుకుంటున్నప్పటికీ రోగులకు కావలసిన కనీస మందులు ఆస్పత్రిలో లభించకపోవడం చాలా విచారకరమని స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ హనుమంతురావును వివరణ కోరగా సెంట్రల్ గవర్నమెంట్ ఎన్ సి డి నుండి ఈ మాత్రలు మనకు వస్తాయని గత 3 నెలలుగా స్టాక్ రావడంలేదని దానితో రోగులకు అందించలేక పోతున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రభుత్వ వైద్యశాలలో గత నెలలుగా షుగర్ రోగులకు అందించే మాత్రలు లేకపోవడంతో స్థానిక పేద ప్రజలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారని ప్రజలకు కావాల్సిన కనీస ఔషధాలు వైద్యశాలలో అందుబాటులో లేకపోవడం విచారకరమని తెలిపారు.

# రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను తొలగిస్తే జరిమానా



వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజాపాలన : హరితహారంలో రోడ్లపై ఇరువైపుల నాటిన మొక్కలను దుకాణదారులు తొలగిస్తే రూ.500 లు జరిమానా విధించాలని, తిరిగి అదే స్థానంలో వారితో మొక్కలు నాటించి సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిఖిల మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో నర్సరీల నిర్వహణ, హరితహారం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, వైకుంఠదామాలు, మున్సిపల్ టాక్స్ కలెక్షన్ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈసారి పట్టణ ప్రగతిలో అభివృద్ధి జరగాలన్నారు. మున్సిపల్ పరిధిలోని నర్సరీల నిర్వహణ కాంట్రాక్టర్లకు అప్పజేప్పాలని సూచించారు. నర్సరీలను అందంగా ఆకర్షనియంగా తీర్చి దిద్దాలన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు వెంటనే గుంతలు త్రవ్వే పనులను ప్రారంభించాలని సూచించారు. ఈసారి అధిక మొత్తంలో అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించాలన్నారు. రోడ్లపై నాటిన మొక్కలను దుకాణాల యజమానులు పార్కింగ్ కొసం తొలగిస్తే రూ.500/- జరిమానా విధించాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా పెద్ద సైజు మొక్కలు నాటి రోడ్లన్నీ పచ్చగా కనిపించాలన్నారు. తాండూర్ పట్టణములో అవెన్యూ ప్లాంటేషన్ పెద్ద ఎత్తున నిర్వహించి గ్రీనరీ పెంచాలని సూచించారు. 10% గ్రీన్ బడ్జెట్ ను పూర్తిగా వినియోగించుకొని పట్టణాలు, పార్కులు పచ్చగా కనబడేలా చేయాలన్నారు. మున్సిపల్ వారిగా అవసరమైన మొక్కల వివరాలు సాయంత్రం వరకు అందజేయాలని ఆదేశించారు. వికారాబాద్ కు అవసరమైన పెద్ద సైజు మొక్కలు ఫారెస్ట్ శాఖ నుండి సేకరించుకోవాలని సూచించారు. పరామపద వాహనాలు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వారం రోజులలో అందుబాటులో ఉంచాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ట్రీ పార్క్ లన్నింటిని గుర్తించి 4 నుండి 5 వరుసలలో మొక్కలు నాటాలన్నారు. ఈ పార్కులన్నింటిని ఈ సంవత్సరంలో పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలని, ఇట్టి ప్రాంగనాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్ లాంటి ఆటలకు అనువుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో వైకుంఠ దామల నిర్మాణపు పనులను వేగవంతం చేసి మూడు నెలలలో పూర్తి చేయాలని, ప్రతి రోజు పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ - నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణములకు సంబంధించి స్థలాల గుర్తింపు, టెండర్లు, అగ్రిమెంట్ పనులు పూర్తి అయినందున వెంటనే నిర్మాణపు పనులను వేగవంతం చేసి సెప్టెంబర్ మసాంతం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ లో ఉన్న మిగులు నిధులతో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను 10 రోజులలో పూర్తి చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీ లలో 95 శాంతం పైన టాక్స్ కలెక్షన్ జరగాలని టియస్ బి పాస్ ద్వారా వచ్చే దరఖాస్తులను ఒక్కరోజు కూడా పెండింగ్ ఉండకుండా లాగిన్ లో ఉన్న ప్రతి దరఖాస్తును వెంటనే క్లియర్ చేయాలన్నారు. పారిశుధ్యం, ఇంటింటి చేత్త సేకరణ ప్రతి రోజు జరగాలని సూచించారు. పై అంశాలపై ప్రతి వారం సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్లు, ఎం.పి.టి.సి. స్థానాల ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి**



మంచిర్యాల బ్యూరో, మే20, ప్రజాపాలన :జిల్లాలో ఖాళీగా ఉన్న జెడ్.పి.టి.సి.లు, సర్పంచ్లు, ఎం.పి.టి.సి.లు, వార్డు సభ్యుల స్థానాల భర్తీ కోసం ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్తో పాటు కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పోలింగ్ కేంద్రాల ముసాయిదా తయారుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మందమర్రి మండలం చిర్రకుంట, చెన్నూర్ మండలం మద్దికల్లో ఎం.పి.టి.సి.ల స్థానాలు, 9 సర్పంచ్, 367 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 388 పోలింగ్ కేంద్రాలను గుర్తించి 380 కేంద్రాలను ముసాయిదాలో పొందుపర్చడం జరిగిందని, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 20 వేల 73 మంది పురుషులు, 25 వేల 717 మహిళలు, 2 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా తుది జాబితా ప్రచురణకు సిద్ధం అవుతుందని తెలిపారు.

## బ్యాంక్ లింకేజీలో ప్రథమ స్థానంలో మంచిర్యాల జిల్లా

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, మే 20, ప్రజాపాలన : బ్యాంక్ లింకేజీలో మంచిర్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు పొందడం గర్వంగా ఉందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. ఈ నెల 18న హైదరాబాద్లో జరిగిన బ్యాంక్ లింకేజీ లాంచింగ్ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా. ప్రథమ స్థానంలో నిలిచినందున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా చేతుల మీదుగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అవార్డు స్వీకరించినందున శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, సహాయ అధికారి శ్రీనివాస్లు జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి 8 వేల 156 స్వయం సహాయక సంఘాలకు 282.01 కోట్లు లక్ష్యం కాగా 108 శాతంతో 6 వేల 624 స్వయం సహాయక సంఘాలకు 304.93 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, బ్యాంక్ లింకేజీ ఎన్.పి.ఎ. రికవరీ 99.27 శాతం చేయడం జరిగిందని తెలిపారు. అవార్డు పొందిన నేపథ్యంలో అధికారులపై బాధ్యత మరింతగా పెరిగిందని, లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించడంలో అధికారులు విశేష కృషి చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం. స్వర్ణలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మందడపు

బోనకల్, మే 20 ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమరజీవి మందడపు నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సభ నేడు మధిర మండలం మల్లవరం గ్రామంలో జరుగుతుందని బోనకల్ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. నాగేశ్వరావు ప్రజల మనిషి అని నియోజకవర్గంలోని మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని ప్రజల మనసులోని ఆయనెప్పుడూ ఉన్నాడని, కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని, ఎంపిటిసి సభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేసి గతేడాది కరోనా మహామ్మారితో మరణించారని తెలిపారు. ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని మల్లవరం గ్రామంలో నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరి స్తారని, ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సీఎల్పీ నాయకులు మధిర ఎమ్మెల్యే, మల్లు భట్టివిక్రమార్క, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సీపీఐ ఇతర ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## అశ్వినికి మంచి వైద్యం అందేలా కృషి చేయాలి

**కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజా పాలన :అశ్వినికి మంచి వైద్యం అందేలా కృషి చేయాలని కాంగ్రెస్ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. శుక్రవారంవికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు అశ్వినికి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యం చేయలేమని వైద్యులు చెప్పగా, బాధితురాలిని హాస్పిటల్ ముందే ఆంబులెన్స్ లో నిస్సహాయ పరిస్థితుల్లో ఉండిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా డిఎంహెచ్ఓ కు కాల్ చేసి మీరు సంబంధిత అధికారి ఏ వైద్యానికి ఏ ఆస్పత్రిలో చికిత్స అందుతుందో తెలుసుకోకుండా మీరు బాధితురాలిని ఎలా పంపిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతకాకపోతే చెప్పండి నా సొంత ఖర్చుతో బాధితురాలిని అపోలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తాం అని హెచ్చరించారు.




"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 21, మే 2022

## అపార్థాల సుడిలో లౌకిక వాదం..!

భారత్ నుంచి వేరుపడిన భూభాగాలతో ముస్లింలకు మాతృభూమిగా పాకిస్థాన్ (పవిత్రభూమి) ఏర్పాటయింది. అలా ఏర్పాటయిన పాకిస్థాన్‌లో నివశిస్తున్న ముస్లిమేతరులను పలు విధాల పారద్రోలడం ద్వారా ఆ దేశం ముస్లింల కోసమే ఉనికిలోకి వచ్చిందన్న వాస్తవాన్ని మరింతగా ధ్రువపరిచారు. అయితే భారత్ సమస్త భారతీయుల అసోం నుంచి రాజస్థాన్ దాకా, కేరళ నుంచి కశ్మీర్ దాకా నివశిస్తున్న హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు కు మాతృభూమిగా కొనసాగుతోంది. అనేక మతాలు, జాతులతో కూడిన ఒక ఆధునిక, ప్రజాస్వామిక, లౌకిక దేశంగా వర్థిల్లేందుకు ఆరాటపడుతోంది. నరేంద్ర మోదీ పాలన ప్రారంభమయ్యేంతవరకు హిందువులకు భారత్, ముస్లింలకు పాకిస్థాన్ అని దేశ విభజనను ఒక సరళ దృక్పథంతో చూచిన హిందూ జాతీయ వాదులు సైతం చాల వరకు ఆధునిక, ప్రజాస్వామిక, లౌకిక భారత్‌ను ఒక వాస్తవంగా అంగీకరించారు. అయితే ఆ దృక్పథం ఇప్పుడు ఇంకెంత మాత్రం లేదు. ముస్లిం వేర్పాటు వాదం, దాని అత్యున్నత దశ అయిన దేశ విభజన ఒక మహా వైరుధ్యంతో పరిసమాప్తి అయింది. పాకిస్థాన్‌ను ప్రగాఢంగా కోరుకున్న వారికి దాని ప్రయోజనం పెద్దగా దక్కలేదు. ఆ దేశంలో వారు మొహజిర్లుగా పరిగణన అవుతున్నారు. మరింత కఠోర వాస్తవమేమిటంటే అనేక కోట్ల మంది ముస్లింలు భారత్‌లోనే ఉండిపోయారు. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలోని కలహాశీల, మతోన్మాద ముస్లిం కులీన శ్రేణుల వారు ముస్లిం వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించారు. పాకిస్థాన్ ఉద్యమానికి పూర్తి మద్దతు నిచ్చారు. చాలా కాలం పాటు వేర్పాటువాద రాజకీయాలతో పెద్దగా ప్రమేయం లేని పంజాబీ, సింధీ, వాయవ్య సరిహద్దు రాష్ట్రాల ప్రజలు యూపీ, బిహారీ ముస్లింలీగ్ నాయకులు రగుల్కొల్పిన మతోన్మాద ప్రభావంలో పూర్తిగా పడిపోయారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఇతర హిందూ మతోన్మాదులు 1925 సెప్టెంబర్ 27 నుంచి దీని కోసం సిద్ధమయ్యారు. వివిధ కారణాలతో భారత్‌లోనే ఉండిపోయిన ముస్లిం వేర్పాటు వాదులు శీఘ్రగతిన కాంగ్రెస్ 'లౌకికవాదుల'తో కలిసిపోయారు. కాల క్రమేణా జాతీయవాద ముస్లింల స్థానంలో మతతత్వవాదులు ప్రాధాన్యం పొందారు. ముస్లిం సామాజిక వర్గం చాలా త్వరితంగానే ఒక ఓటు బ్యాంకుగా పరిణమించింది. చట్ట సభలలో ప్రాతినిధ్యం పొందేందుకు, ఇతర స్వార్థ ప్రయోజనాలు సాధించుకునేందుకు మాజీ వేర్పాటువాదులు ఆ ముస్లిం ఓటు బ్యాంకును బాగా ఉపయోగించుకున్నారు. ఆ వేర్పాటువాదులే ముస్లింలను జాతిలో అంతర్భాగంగా ఉన్న ఒక జాతిగా చెప్పడం ప్రారంభించారు కాంగ్రెస్‌లోని హిందూ మతోన్మాద శక్తులు వీరు అధిక సంఖ్యాకులే లౌకికవాదాన్ని ఒక ఆధునికీకరణ ప్రక్రియగా కాకుండా కేవలం సహన భావంగా నిర్వచించడం ప్రారంభించారు. లౌకికవాదమంటే ఇతర మతాల పట్ల సహన భావాన్ని చూపడం మాత్రమే కాదు, ఆధునిక విలువలు, వివేచనలో నమ్మకాన్ని కలిగి ఉండడమే లౌకికవాదం. అయితే మనం దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నాం. దాని దుష్ఫలితాలను ఇప్పుడు మనం బాగా చవి చూస్తున్నాం. షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రతిస్పందించిన తీరును చూడండి. ఉమ్మడి పౌరస్మృతిని శాసనంగా చేయడంలో చొరవ చూపేందుకు కాంగ్రెస్ నిరాకరించిందని ఆ ప్రతిస్పందనను బట్టి మనకు అర్థమయింది. రాజీవ్ గాంధీ ప్రోత్సాహంతో అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లోక్‌సభలో సుప్రీంకోర్టు తీర్పుకు మద్దతు తెలుపుతూ ప్రసంగించినప్పుడు సంప్రదాయ, నయా వేర్పాటువాద ముస్లింలు మినహా అందరూ పెద్ద పెట్టున హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ముస్లిం ఎంపీల వైఖరి రాజీవ్ గాంధీకి కలవరపాటు కలిగించింది. విలక్షణ 'లౌకికవాద' రాజకీయవాదులు అందరూ అలానే వ్యవహరిస్తారు మరి. కాంగ్రెస్‌కు ముస్లిం ఓటు బ్యాంకు తగ్గిపోగలదని ఆయన ఆందోళన చెందారు. కాంగ్రెస్‌లోని జియా ఉల్‌అన్సారీ లాంటి వాళ్లను ఆయన ఉసిగొల్పారు. సుప్రీంకోర్టు తీర్పుకు అక్షేపణలు చెప్పడం ప్రారంభమయింది. దేశ వ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్న నయా వేర్పాటువాద ముస్లింలు అందరూ ఆ విమర్శలను మరింత తీవ్రతరం చేశారు. అరిఫ్ ఎక్కడకు వెళ్లినా ఆయనపై భౌతిక దాడికి ప్రయత్నాలు జరిగేవి. ఆయనను ఎంతగా పరిహసించేవారు, దూషించేవారు. ఇదంతా ఒక పథకం ప్రకారమే జరిగేది. ఈ పరిణామాలకు విసుగు చెందిన అరిఫ్ కాంగ్రెస్ పార్టీ నుంచి నిష్క్రమించారు. 'నకిలీ లౌకికవాదం' అనే పదం మన రాజకీయ పరిభాషలోకి ప్రవేశించింది. అరిఫ్ కష్టాలు, సమస్యలు అంతటితో ముగియలేదు. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నేతృత్వంలోని జన్ మోర్చాలో పరిస్థితులు మెరుగ్గా ఏమీ లేవు. అలహాబాద్‌లో వీపీ సింగ్ తరఫున ప్రచారం చేసేందుకు సయద్ షహబుద్దీన్ ఒక షరతు విధించారు. వీపీ సింగ్ సన్నిహిత సహచరుడు, జన్ మోర్చా సహ సంస్థాపకుడు అయిన అరిఫ్ అలహాబాద్‌లో ప్రచారం చేస్తే తాను ప్రచారం చేయబోనని షహబుద్దీన్ ఖండితంగా చెప్పాడు. అరిఫ్ హఠాత్తుగా అలహాబాద్‌లో నిషిద్ధుడు అయిపోయారు. వ్యవస్థ మార్పునకు వీపీ సింగ్ చేస్తున్న పోరాటంలో సయద్ షహబుద్దీన్ చేరాడు! అయోధ్యలో బాబ్రీ మసీద్ వివాదం తీవ్ర చర్చ జరుగుతున్న సమయంలో వివేకశీలురు హిందువులు ముస్లింల మధ్య రాజీ కుదిర్చేందుకు ప్రయత్నించారు. ప్రముఖ పాత్రికేయుడు కుల్దీప్ నయ్యర్ తరచు వివిధ డ్రాయింగ్‌లను చూపుతూ ముస్లింలు ఎక్కడ నమాజ్ చేయాలో, రామ్ లల్లాకు హిందువులు ఎక్కడ పూజలు నిర్వహించాలో సూచించేవారు. ఆ స్థానంలో ఒక ఆసుపత్రి లేదా ఒక ఉన్నత విద్యా సంస్థ లేదా ఒక ఉద్యానవనం ఇత్యాది 'లౌకిక' కట్టడాలను నిర్మించాలని మరికొంత మంది విజ్ఞులు సూచించారు. అయితే భారతీయ పురావస్తు శాఖ రక్షణలో ఉన్న కట్టడమని, దాని ఉనికికి ఎటువంటి మార్పు తలపెట్టకూడదని ఎవరూ సూచించలేదు. అటువంటి సూచనే నిజమైన లౌకికవాద వైఖరి అయ్యేది. ఆగ్రహావేశాలు తీవ్రమయ్యాయి. ప్రజలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడం పెరిగిపోయింది. అసలు శ్రీరామచంద్రుడు చారిత్రకంగా ఉన్న వ్యక్తే అని హిందువులు నిరూపించాలని సయద్ షహబుద్దీన్ (ఈయన ఒకప్పుడు అటల్ బిహారీ వాజపేయి ఆశ్రితుడు) డిమాండ్ చేశాడు. హిందువులు రాముని చారిత్రక అస్తిత్వాన్ని నిరూపిస్తే ఆ స్థలంలో హిందూ ఆలయాన్ని నిర్మించేందుకు అనుమతిస్తామని షహబుద్దీన్ అన్నాడు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చివేశారు. మరి ఆ స్థానంలో ఆ తరువాత నిర్మాణమయ్యేది ఏమిటి? అయోధ్యలోని ఆ స్థలం హిందువులకు చాలా ముఖ్యమైనది ముస్లింలకు అక్కడి భవనం పవిత్రమైనది. అయినప్పటికీ ఆ స్థలం తమకు దక్కాలని ముస్లింలు పట్టుబట్టారు. మసీదే కూల్చివేత చట్టవిరుద్ధమని భావిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ బద్ధమైన తీర్పుకంటే మరింత విజ్ఞతాయుతమైన తీర్పును వెలువరించింది. హిందూముస్లిం సంబంధాలలో సామరస్యానికి దోహదం చేయని మరో అంశం కశ్మీర్ సమస్య. ఈ సమస్యపై ముస్లిం నాయకులలో ఒక స్పష్టమైన జాతీయ వైఖరి కొరవడింది. ఈ దేశంలో ముస్లింలు అత్యధిక సంఖ్యలో ఉన్న ఏకైక రాష్ట్రం కశ్మీర్. మరి ఆ రాష్ట్ర ముస్లింలు తాము భిన్న మతానికి చెందిన వారమనే కారణంతో దేశం నుంచి విడిపోదలుచుకున్నప్పుడు మిగతా భారతదేశంలోని ముస్లింలు ఆ విషయమై తమ వైఖరి ఏమిటో తప్పక తెలియజేయవలసి ఉంది. కశ్మీర్ భవిష్యత్తు వారి భవిష్యత్తుపై కీలక ప్రభావం చూపడం ఖాయం. అది అనివార్యం కూడా. కశ్మీర్ కనుక భారత్ నుంచి వేరుపడడం జరిగితే హిందువులకు భారత్, ముస్లింలకు పాకిస్థాన్ అన్న పాత భావన మళ్లీ ప్రజలపై అమిత ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. భావోద్వేగాల ప్రాధాన్యాన్ని విస్మరించడం తగదు. అయినా ముస్లింనాయకులు ఈ వాస్తవాన్ని ఉపేక్షించి 'బాంబే' సినిమా మొదలైన అల్ప విషయాలకు ప్రాధాన్యమిస్తున్నారు. జాతీయ ప్రాధాన్యమున్న విషయాలను విస్మరించడం సమంజసమేనా? కశ్మీర్ లోయలో కశ్మీరీ పండిట్ల ఊచకోత గురించిన 'కశ్మీర్ ఫైల్స్' అన్న సినిమాను ప్రశంసించి, ప్రోత్సహించడం ద్వారా ప్రధాని మోదీ కశ్మీర్ సమస్య పరిష్కారంపై తన శ్రద్ధాసక్తులు ఏమిటో తెలియజేశారు. ఒకరి సంవేదనలు, ఆకాంక్షల పట్ల మరొకరి సున్నిత వైఖరి ఒక పరస్పర వ్యవహారం. ఇది సమున్నతంగా ఉండాలంటే చరిత్ర పట్ల ఉమ్మడి దృక్పథం తప్పనిసరి. ఉమ్మడి జాతీయతకు అత్యావశ్యకాలలో ముఖ్యమైనది చరిత్ర పట్ల ఉమ్మడి అవగాహన అని డాక్టర్ అంబేడ్కర్ స్పష్టం చేశారు. ఈ ఉమ్మడి దృక్పథం ఎలా అభివృద్ధి చెందుతుంది? అమీర్ ఖుస్రో, తాన్‌సేన్, బిస్మిల్లాఖాన్, భీమ్‌సేన్ జోషి, తాజ్‌మహల్, మీనాక్షీ ఆలయం, అక్బర్, శివాజీ, కృష్ణదేవరాయలు, మహమ్మద్ ఖులీ కుతుబ్‌షాలను సమానంగా గౌరవించినప్పుడే అది జరుగుతుంది. వీరందరినీ తమకు గర్వకారణంగా ప్రతి భారతీయుడూ భావించితీరాలి. తమ ఉమ్మడి వారసత్వంగా వారిని ఆదరించాలి. అయితే ఇది సంభవమయ్యేందుకు అనుమతిస్తారా? రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తన శతాబ్ది ఉత్సవాలను అయోధ్య, కాశీ, మథుర విజయాలతో జరుపుకోవడానికి ఎదురుచూస్తున్నది.

# 'భారత్ జోడో' భవిష్యత్తును గెలుస్తుందా?

'అవివేకత ఒకే రకమైన పనిని పదే పదే చేస్తూ, ప్రతీసారీ విభిన్న ఫలితాలను ఆశిస్తుంది' భౌతిక శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ మాటగా సుప్రసిద్ధమైన ఈ సత్య వాక్యం గత పది సంవత్సరాల కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ స్థితిని సూచించడం లేదూ?! కనుకనే కాబోలు, ఈ మహోన్నత పురాతన రాజకీయ పక్షం కాలం దెబ్బల నుంచి కోలుకునేందుకు 'చింతన్ శివిర్' మేధో మథనానికి పూనుకోవడం పట్ల సంశయాలు వ్యక్తం చేసినవారే అత్యధికంగా ఉన్నారు. పరాజయం నుంచి ఘోర పరాజయానికి పయనిస్తూ కూడా పాఠాలు నేర్చుకోని ఒక రాజకీయ పార్టీ, హఠాత్తుగా పునరుజ్జీవ సంకల్పంతో మేధో మథనానికి పూనుకోవడం విస్మయం కలిగించకుండా ఎలా ఉంటుంది? పరిహాసానికి తావివ్వకపోవడమనేది ఆశ్చర్యకరమే అవుతుంది. ఎనిమిదేళ్ల అధికారరాహిత్యం నేర్పని పాఠాలను ఉదయ్‌పూర్ రాజహర్మ్యంలో మూడు రోజుల 'చింతన్ శివిర్' నేర్పగలదా? లక్ష్యసాధనకు పనికివచ్చే మార్గాలను ఆ మేధో మథనం చూపగలదా? ఉదయ్‌పూర్ సదస్సుకు కొద్ది రోజుల ముందు కాంగ్రెస్ యువ నేత ఒకరు ఈ కాలమిస్ట్‌తో జరిపిన మాటా మంతీలో ఇలా అన్నారు: 'కాంగ్రెస్‌లో ఒక 'విప్లవం' రాబోతుంది. పరిస్థితులు ఇంకెంతమాత్రం యథాతథంగా ఉండబోవు'. గొప్ప ఆశాభావం, సందేహం లేదు. అయితే కాంగ్రెస్ 'ఉదయ్‌పూర్ డిక్లరేషన్'లో ధర్మపరాయణ శ్లోకాలు, వచనాలు మెండుగా ఉన్నాయి కానీ సంభావ్య నవ పథ నిర్దేశక ఆలోచనలే కానరావడంలేదు. బీజేపీ హిందుత్వ భావజాలాన్ని ప్రతి ఘటించేందుకు 'భారతీయత'ను స్వీకరించాలని, 'వసుధైవ కుటుంబకం' ఆదర్శాన్ని శిరసావహించాలని ఆ డిక్లరేషన్ పిలుపునిచ్చింది. కాంగ్రెస్ శ్రేణులు ఈ నిర్దేశాలను చిత్తశుద్ధితో పాటించాయనే అనుకుందాం. అయితే అది, ప్రస్తుత 'కొత్త' భారత దేశానికి 'భారత జాతీయవాదం'ను ఎలా స్ఫూర్తిదాయకం చేయగలుగుతుంది? అలాగే 'ఒక కుటుంబం, ఒక టిక్కెట్' అనే 'విప్లవాత్మక' నిర్ణయాన్ని కూడా చూడండి. ఆసేతు శీతాచలం ప్రతి ప్రాంతాన 'కాంగ్రెస్ కుటుంబాలు'గా సుప్రసిద్ధమైనవి వేలకు వేలుగా ఉన్నాయి. మరి పై నిర్ణయాన్ని అమలుపరచడమంటే బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంతో ఘనీభవించిన గతంతో తెగతెంపులు చేసుకోవడమే. అయితే ఆ 'ఒక కుటుంబం, ఒక టిక్కెట్' నిర్ణయాన్ని ఒక అనుబంధ షరతుతో ముడిపెట్టారు. ఒకే కుటుంబం నుంచి రెండోవారు ఎవరైనా ఎన్నికలలో పోటీచేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని అపేక్షిస్తే, అతడు కనీసం ఐదు సంవత్సరాల పాటు ఒక 'ఆదర్శప్రాయమైన రీతి'లో పార్టీ బలోపేతానికి కృషిచేసివుండాలి. ఈ అనుబంధ సూత్రం ప్రస్తుత అధినేతలైన గాంధీ త్రయానికే కాకుండా మరెన్నో ఇతర కుటుంబాల వారు కూడా ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. అంతిమ పర్యవసానమేమిటి? యథాతథ పరిస్థితే సుమా! కాంగ్రెస్‌ను కొత్త పుంతలు తొక్కించేందుకు ఉద్దేశించిన మరో సిఫారసునే తీసుకోండి. కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం (సీడబ్ల్యూసీ)తో సహా అన్ని స్థాయిలలోనూ పార్టీ పదవులలో యాభై శాతాన్ని విధిగా 50 సంవత్సరాల వయసు లోపు వారికే ఇవ్వాలని, అలాగే అన్ని స్థాయిలలోనూ ఆయా పదవులను నిర్వహించేవారి పదవీ కాల పరిమితిని ఐదు సంవత్సరాలుగా నిర్ణయించాలని ఆ సిఫారసు నిర్దేశించింది. అన్ని 'ఎన్నికైన పదవులకు' ఒక 'పదవీ విరమణ వయసు'ను నిర్ణయించాలని యువజన వ్యవహారాల కమిటీ ప్రతిపాదించింది. ప్రత్యర్థి బీజేపీ విజయవంతంగా అమలుపరుస్తోన్న 'మార్గదర్శక్ మండల్' భావనే, బహుశా, ఈ ప్రతిపాదనకు స్ఫూర్తి అయివుంటుంది. అయితే సదస్సు అంతిమ తీర్మానంలో ఏ పదవికీ ఎటువంటి వయో పరిమితిని నిర్దిష్టపరచలేదు. రాజ్యసభలో శాశ్వతంగా తిష్ఠ వేసిన నాయకులకు కూడా పదవీ కాల పరిమితులు వర్తిస్తాయా అనే విషయమై ఎటువంటి స్పష్టత లేదు. ఎందుకీ సందిగ్ధత? కాంగ్రెస్ వ్యవహారసరళి అంతే కదా అని అనుకోక తప్పదు. అవును, కాంగ్రెస్‌ను ఇటీవలి కాలంలో మనం ఎలా అవగతం చేసుకున్నామో మరి చెప్పాలా? వయో వృద్ధ పార్టీగా అది మన గౌరవానికి కాకుండా పరిహాసానికే ఎక్కువగా పాత్రమవుతూ వస్తోంది. 1998 నుంచి సీడబ్ల్యూసీకి ఒక్కసారైనా ఎన్నికలు జరిగాయా? కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సరిగా పనిచేస్తుందా? సమాధానం స్పష్టమే. సంస్థాగత ఎన్నికలు పదే పదే వాయిదా పడడమేకానీ జరిగిందెప్పుడు? ఒకే పదవిని ఒకే నేత సంవత్సరాల తరబడి అంటిపెట్టుకుని ఉండిపోవడం మామూలైపోయింది. మరి పార్టీకి ఎడతెగని వైఫల్యాలు ఆనవాయితీ అయిపోవడంలో ఆశ్చర్యమేముంది? సరే, సోనియా గాంధీ ఇంచుమించు పాతికేళ్ల నుంచి పార్టీ అధినేత్రిగా ఉన్నారు. ఫ్రెంచ్ లోకోక్తి ఒకటి మన కాంగ్రెస్‌కు పూర్తిగా వర్తిస్తుంది: పరిస్థితులు ఎంతగా మారుతాయో అవి అంతగా యథాతథంగా ఉంటాయి. మనుగడ సంక్షోభంలో ఉన్న పార్టీకి, క్రమానుగతమైన మెరుగుదల సాధించడమనే దృక్పథం ఏ విధంగా మేలు చేయగలుగుతుంది? ఈ విషయమై కాంగ్రెస్ సందిగ్ధావస్థను రాహుల్ గాంధీ నిష్కపటంగా ఒప్పుకున్నారు. పార్టీ దుస్థితిపై ఆయన అంతర్ముఖుడయ్యారు. ప్రజలతో సంబంధాలు తెగిపోవడమే ప్రస్తుత విపత్కర పరిస్థితికి కారణమని ఆయన అంగీకరించారు. ఒక దశాబ్దానికి పైగా కాంగ్రెస్ ఓట్ల శాతంలో పెరుగుదల ఏ మాత్రం లేకపోవడానికి కూడా ప్రజలతో సంధానం లేకపోవడమేనని రాహుల్ గుర్తించారు. మరి ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించుకోవడమెలా? జనసందోహంతో సంధానాన్ని ఎలా పునరుద్ధరించుకోవాలి? భారత్ జోడో యాత్ర. ఉదయ్‌పూర్‌లో మూడు రోజుల చింతన్ శివర్ ముగింపు సమావేశంలో సోనియా గాంధీ ఇలా చెప్పారు: "మహాత్మా గాంధీ జయంతి రోజున కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా భారత్ జోడో యాత్ర' ప్రారంభమవుతుంది. మన మందరమూ ఆ యాత్రలో పాల్గొంటాం. ఒత్తిళ్లకు గురవుతోన్న సామాజిక సామరస్య సంబంధాలను సంరక్షించేందుకు, దాడులకు గురవుతున్న మన రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, సామాన్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ఈ యాత్రను సంకల్పించాము". మహాత్ముని స్ఫూర్తి ఆవాహనతో నిర్వహించే దేశవ్యాప్త యాత్రతో కాంగ్రెస్ మళ్లీ దేశ రాజకీయాలలో కీలక పాత్ర వహించగలుగుతుందా? సందేహించవలసిన అవసరముంది. లాల్ కృష్ణ ఆడ్వాణీ 1990లో నిర్వహించిన రామ జన్మభూమి యాత్ర సఫలమయిందంటే అందుకు కారణం హిందూ మత వైభవ పునరుద్ధరణ లక్ష్యంతో అది జరగడమే అన్న వాస్తవాన్ని విస్మరించకూడదు. మహాత్ముని శాంతి సామరస్యాల విలువల గురించి 'కొత్త' భారతదేశంలో గంభీరంగా ఉద్ఘాటించడం వల్ల ప్రయోజనముంటుందా? వాటిని ఎలా ఒక ప్రభావశీల కార్యాచరణగా మార్చనున్నదీ స్పష్టం చేయాలి. అంతేకాదు. కార్యకర్తలను పెద్ద ఎత్తున సమీకరించాలి. లక్ష్య సాధనకు వారిని పురిగొల్పాలి. ఇందుకు సమర్థనాయకులు ఎంతైనా అవసరం. ఇదంతా ప్రజలను విశేషంగా ఆకట్టుకునేందుకు తప్పనిసరి. నిబద్ధ కార్యకర్తలు, దీక్షాదక్షులైన నాయకులు లేకుండా ఏ పార్టీ కూడా ఏమీ సాధించలేదు. మరి కాంగ్రెస్ ఇప్పుడు భావజాలపరమైన గందరగోళంలో ఉన్నది. ప్రేరణ లేని కార్యకర్తలు, ఉత్తేజపరచలేని నాయకులతో కాంగ్రెస్ తన నవ సంకల్పాన్ని ఎలా నెరవేర్చుకోగలుగుతుంది? మాటలకు చేతలకు అవినాభావ సంబంధముంటేనే ప్రజలు ఆకర్షితులు అవుతారు. గత అక్టోబర్‌లో కాంగ్రెస్ ఏమి చెప్పిందో గుర్తుచేసుకోండి. ధరల పెరుగుదలపై 'నిరంతర' ఆందోళన ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. పాదయాత్రలు సైతం నిర్వహిస్తామని వాగ్దానం చేసింది. అంతిమంగా జరిగిందేమిటి? ట్విటర్ కిచకిచలు విన్పించాయి గానీ ప్రజాక్షేత్రంలో కార్యశీలురు ఎవరూ కానరాలేదు. సరే, అసలు సమస్యకు వద్దాం. అది: నాయకత్వం. చింతన్ శివిర్‌లో కాంగ్రెస్ వాస్తవ నాయకుడు రాహుల్ గాంధీయేనని స్పష్టమయింది. కాంగ్రెస్ పార్టీయే తన 'కుటుంబమని' జవహర్ లాల్ నెహ్రూ మునిమనవడు చెప్పాడు. ఆరెస్సెస్–బీజేపీ భావజాలానికి వ్యతిరేకంగా సుదీర్ఘ రాజకీయ పోరాటం చేస్తానని ఆయన వాగ్దానం చేశారు. మరి తన సంస్కరణ భావాలతో, పార్టీలో పాదుకుపోయిన స్వార్థ ప్రయోజనాల బృందాలను తన లక్ష్య సాధనకు కలుపుకుపోగలరా? ఇందుకు ఆయన కార్యాచరణ ఏమిటి? అధికార రాజకీయాలను ఆచరించడానికి సంశయిస్తున్న రాహుల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఏదో అద్భుతం జరుగుతుందనే ఆశతో నిరీక్షించకుండా స్పష్టమైన దార్శనికత, పటిష్ఠ కార్యాచరణతో ఎప్పుడు రంగంలోకి దిగుతారు? కాంగ్రెస్ భావి వ్యవహారాలలో ప్రియాంకా గాంధీ వాద్రా ఎటువంటి పాత్ర వహించనున్నారు? ఇదీ అస్పష్టంగా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌ను విజయ పథాన నడిపించడంలో విఫలమయినప్పటికీ పార్టీ విధాన నిర్ణయాలలో ఆమె ఇప్పటికీ ప్రభావశీల పాత్ర నిర్వహిస్తూనే ఉన్నారు. ఇక ముందూ నిర్ణయాత్మక పాత్ర వహిస్తారా లేక ప్రధాన నిర్ణయాలు అన్నిటినీ సోదరుడు రాహుల్‌కే వదిలి వేస్తారా? మరి సోనియా విషయమేమిటి? కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను పాక్షికంగా నిర్వహించడానికే ఆమె పరిమితమవుతారా? లేక వర్గాలు, ముఠాల మయమైన కాంగ్రెస్‌ను సమైక్యంగా నిలిపే శక్తిగా కొనసాగుతారా? నిజం చెప్పాలంటే బీజేపీ సదా 'విభజన' రాజకీయాలకు పాల్పడుతుండగా కాంగ్రెస్‌లో తాత్కాలిక నాయకత్వ శైలి ఆ పార్టీని నిరంతర జడత్వంలోకి నెట్టివేసింది. కాంగ్రెస్‌ను అన్ని స్థాయిలలోనూ తక్షణమే సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఉదయ్‌పూర్ డిక్లరేషన్ గుర్తించింది. మంచిదే. మరి ఏదైనా పాదయాత్రకు ఉపక్రమించే ముందు కాంగ్రెస్ తన ఆత్మవంచనాత్మక భ్రమల నుంచి బయటపడాలి. 'ఆ ఒక్క కుటుంబం' మాత్రమే భారత్‌ను కాపాడగలదనే నిశ్చిత వైఖరికి స్వస్తి చెప్పి తీరాలి. ఎందుకు? నాయకత్వం తమ స్వతస్సిద్ధ ప్రత్యేక హక్కు అన్న ఆలోచనా ధోరణి, వ్యవహార శైలికి రూపు కట్టిన 'పాత' కాంగ్రెస్‌ను 'కొత్త' భారతదేశం తిరస్కరించింది. భారత్‌ను 'రక్షించడం' అనే నవ సంకల్పాన్ని అటుంచి, మొట్ట మొదట పార్టీలో యథాతథ పరిస్థితులకు ముగింపు పలికి కాంగ్రెస్ తనను తాను కాపాడుకోవాల్సిన అగత్యం మిక్కుటంగా ఉంది.



## తెలుగు తల్లి పుత్ర విలాపం..సిరివెన్నెలకు నివాళి

పద 'సిరి' జల్లులు కురిసే
వెండి వెన్నెల తెరపై
సినిమా కు పాట ఎంత ప్రాణమో
ఆ పాటకు 'సిరివెన్నెల'
అంత ప్రబంధం
ప్రతి పలుకు ప్రభంజనమే
ప్రతి పదమూ ప్రయోజనమే
ప్రతి పాటా 'సిరి' కొత్త ప్రయోగమే
ప్రతి మాటా సిరా కొక ప్రయాగమే
నాటి పాటల స్ఫూర్తి కీ
నేటి పాటల కీర్తికి
నడుమ వారధి నీ పాట
సినీ యుగంలో 'సిరి' తరం నీది
భక్తి, ముక్తి గీతాలేనా
నిగ్గదీసి అడిగే దమ్ము
నిప్పుతోటి కడిగే దైర్యం
ప్రేమించే గుణం
ప్రేమను పంచే గణం
వేదాంతం సిద్ధంతం రాద్ధాంతం
అదేమైనా సరే,
సరిలేరు సిరికెవ్వరు
ఒక్కకలం లో ఎన్ని కోణాలో
ఒకే గళం లో అన్ని బాణాలూ
బంధించి సంధించే
సీతారామశస్త్రం
కలుషిత పంకమునన్
గుబాలించే పద్మావతం
నీ సొంతం నీ శాస్త్రం
ఇలా ఎలా రాశావయ్యా
అచిరకాలంలోనే
అజరామర సాహిత్యం
రాజ యోగీ సినీ కవీ
ఓ సీతారామశాస్త్రీ...
ఈ దశాబ్దాలలో కూడా
శుద్ధ శబ్దాల వెల్లువ
అది నీకే సాధ్యం నీకే సొంతం
అంతరించి పోతున్న
అక్షరాల్లో తెలుగుకు నీవే
అక్షరాలా తెలుగు దనం
తెలుగు పాటకు ధనం ఇంధనం
తెలుగు శ్రోతకు స్వరం సర్వం
ఆధునికంలో అంత స్వచ్ఛతగా
అరమరికలు లేని అపస్వరాల్లేని
అపరిపక్వతలేని అశుద్ధం కాని
అక్షర క్షీరాబ్ధి పై తేలియాడు
నిఖార్సైన తెలుగుపల్లకిపై
నీ ప్రయాణం పరిమళభరితం
అందుకేనేమో అంతలోనే
అలుముకుంది తెలుగింటి ముద్దు బిడ్డకు
కాల దోషం అకాల ద్రోహం
జగమంత కుటుంబం వీడే వైనం
మూడువేల బిడ్డలకు జీవం పోసి
ఇంకెన్నో ఉదయించే నీ పాటలను
అర్ధాంతరంగా వదలి,
నిశ్వాసం నీలో ఆగిపోతే,
అది శ్లోకమైనా శోకమైనా
తెలుగుతల్లికీ పుత్ర విలాపం! నీవు,
తెలుగు చలన చిత్ర తెరపై
వెలిగే చిరజ్యోతివి చిరకీర్తివి!!
నిశీధిలోకి వెన్నెల సిరులు
నిశ్శబ్దంలోకి నీ శబ్దం సవ్వడులు
తరలివెళ్లినా, విడిచి పోయినా
కనిపిస్తుంది కదలిస్తుంది %న
%నీ ప్రతి అక్షరంలో నీదో మార్గం
నీ ప్రతి పాటా మాకో జ్ఞాపకం!!!

**'సిరివెన్నెల సీతారామశాస్త్రి' కి**
**"అక్షర నివాళులు" అర్పిస్తూ...**
**దానన్నగారి కృష్ణమూర్తి**

# ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం తథ్యం







వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజాపాలన :తల్లితండ్రుల శ్రమ, వారి ఆశయం వృధా కాకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికా బద్ధంగా చదివితే తప్పనిసరిగా విజయం సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం స్థానిక యస్‌ఏపి కళాశాలలో యస్సి, యస్టి నిరుద్యోగ యువతి యువకులకు గ్రూప్ ఉద్యోగాల కొరకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యస్సి, యస్టి సంక్షేమ శాఖల ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు గ్రూప్ పరీక్షల ఉచిత శిక్షణ అందించి వారు మంచి ఉద్యోగాలు సాధించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. శిక్షణలో భాగంగా ఐదు సబ్జెక్టుల స్టడీ మెటీరియల్ తో పాటు సెలబస్ ను అర్థం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల శ్రమ వృధా కాకుండా రెండు నెలలు కష్టపడి చదివి విజయం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా యస్‌ఏపి స్టడీ సెంటర్లో అందుతున్న శిక్షణ, సేవలపై యువకులను అడుగగా, శిక్షణ తరగతులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, దీనితో పాటు మధ్యాన్న భోజనం బాగుందని ఎక్సపర్టు ఫాకల్టీ లతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నోటు బుక్కులు, న్యూస్ పేపర్లు, స్టడీ మెటీరియల్ అందించడం జరుగుటిందన్నారు. శిక్షణకు ప్రతి ఒక్కరు సమయ పాలన, క్రమశిక్షణతో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు శ్రద్ధతో చదువుకోవడం జరుగుతుందని కలెక్టర్ కు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌ఏపి కళాశాల ప్రిన్సిపాల్ మందారిక, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, సీనియర్ లెక్చరర్ సోమన్న, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సంపత్ క్రాంతి ఎక్స్ ప్రెస్ ను ప్రతిరోజు నడపాలి

### వ్యాపార సంస్థ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ విజ్ఞప్తి



బెల్లంపల్లి మే 20 ప్రజా పాలన ప్రతినిధి:. ఏపీ సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ రైలును, వారంలో రెండు రోజులు కాకుండా, ప్రతీ రోజు నడపాలని, అలాగే దక్షన్, జిటి, కేరళ, తమిళనాడు, నవజీవన్, వంటి సూపర్ ఫాస్ట్ రైళ్లను కూడా బెల్లంపల్లిలో ఆపాలని బెల్లంపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ దక్షిణ మధ్య రైల్వే జీఎం కు గురువారం పంపిన విజ్ఞాపన పత్రంలో ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పత్రికలవారితో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎంపీ లు, కేంద్ర రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి ప్రజలకు జరిగే అసౌకర్యాలను వారితో చర్చించి, దక్షిన్, గ్రాండ్ ట్రంక్ , కేరళ, నవజీవన్, తమిళనాడు, సూపర్ ఫాస్ట్ రైళ్లను, బెల్లంపల్లి లో నిలిపేందుకు కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 20 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం లోని కాసిపేట మండలం ముత్యంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాల పనితీరును, సిబ్బంది హాజరు తీరును ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి వ్యక్తికి, వీలైనంత వరకు చికిత్స అందించాలని, సరైన మందులను సరిపడ ఇవ్వాలని, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ, వివిధ రకాల చికిత్సల కోసం వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చంద్రయ్య , వైస్ ఎంపీపీ విక్రమ్ రావు , ఎంపీటీసీ రాంచందర్ , ముత్యంపల్లి ఉపసర్పంచ్ తిరుపతి , ముత్యంపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసుదేవ్ , బెల్లంపల్లి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్ కుమార్ , ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు,తదితరులుపాల్గొన్నారు .

## మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి పలు కార్యక్రమాలు హాజరు



మధిర 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీపరిధిలో శుక్రవారం నాడు ముందుగా కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత టిఆర్ఎస్ నాయకులు కోటా రాంబాబు ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని నూతన గృహప్రవేశం లో పాల్గొని దీవించు అనంతరం మధిర ఆర్.కె.ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు "ఎ.ఆర్.సమీర్" రచనా,దర్శకత్వంలో రూపొంచబడిన "సుబ్బారావు గారి అమ్మాయి" షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ ను శుక్రవారం టి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ "ఎంపీ శ్రీ.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి" చేతుల మీదుగా "ఎ.ఆర్.సమీర్ టాకీస్" యుట్యూబ్ ఛానల్ లో విడుదల చేశారు. ట్రైలర్ చూసాక శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ ఎ.ఆర్.సమీర్ ను అభినందించారు అనంతరం డైరెక్టర్ ఎ.ఆర్.సమీర్ మాట్లాడుతూ ఆడపిల్లల గురించి సమాజానికి చక్కటి సందేశానిచ్చే కథాంశంతో పాటుగా మంచి ఆహ్లాదకరమైన వినోదంతో ఈ చిత్రం ఉంటుందని తెలిపారు అదేవిధంగా ఈ షార్ట్ ఫిల్మ్ ఈ నెల 24న విడుదల అవుతుందని అందరు తప్పకుండా చూసి షేర్ చేసి సపోర్ట్ చేయవల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలోచిత్రయూనిట్ మరియు డాక్టర్.కోటా రాంబాబు , యన్నం కోటేశ్వరరావు , శ్రీమతి.ఆర్.కె.జ్యోతి పాల్గొన్నారు.

## మంచి ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలి: మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, మే20 (ప్రజాపాలన ప్రతినిధి):విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాలకు పేరును తీసుకు రావాలనిపీర్జాదిగూడ మున్సిప ల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని జ్యోతి వెలిగించి, పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో 10/10 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల నగదు బహుమతులు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యప్రసాద్,వెంకటేష్,తిరుమలేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచారంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



ఘట్కేసర్ (ప్రజాపాలన) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ కి దగ్గరలో పోచారం మున్సిపాలిటీ లో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఈ ఆలయ నిర్మాణం కోసం స్థల దాత కి, అలాగే ఆలయ నిర్మాణనికి సహకరించిన పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి అమ్మవారి దయ ఎల్లప్పుడు మన అందరికి ఉంటుందని తెలుపుతూ అమ్మవారి దర్శనం చేసుకున్నామని తెలిపారు...ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, పోచారం కౌన్సిలర్లు, ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,%దీజ% సెల్ అధ్యక్షుడు బర్ల హరి శంకర్ ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు



మేడిపల్లి, మే20 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ ఇందిరా నగర్, శ్రీరామ కాలనీలలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు జలమండలి మరియు సివరేజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి ఇందిరా నగర్, శ్రీరామ కాలనీ లలో పర్యటించి నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం జాన్ షరీఫ్, డి జి యం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, సూపర్ వైజర్ కిషన్ పాల్గొన్నారు.

## రైతులకు జిలుగు విత్తనాల పంపిణీ



రాయికల్, మే 20 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం రైతులకు వర్షాకాలం పంటల కొరకు జీలుగు విత్తనాలను సహకార సంఘం చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిపద్మావతి, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ వినయ్ బిస్వాసును అరెస్టు చేయడం అప్రజాస్వామికం: రేగుంట చంద్రశేఖర్



బెల్లంపల్లి మే 20 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న, ప్రజా ప్రతినిధులను, అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక మని సి పి ఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్ అన్నారు.గురువారం నాడు వరంగల్ లో పేదల ఇండ్ల స్థలాల కోసం సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పోరాటంలో పాల్గొన్న ఎం పి, వినయ్ భిష్వాస్ ను అక్రమంగా పోలీస్ లు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ, శుక్రవారం బెల్లంపల్లిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా రేగుంట చంద్ర శేఖర్ మాట్లాడుతూ, కే సి ఆర్ ఇచ్చిన హామీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని,కనీసం పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి మూడు లక్షల రూపాయలు కేటాయించిన ఇండ్లు కట్టుకుంటారని, పేదల కోసం నిరంతరం పోరాడుతున్న ఎం పి ని అరెస్ట్ చేయడం దుర్మార్గం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు ,బొల్లం పూర్ణిమ,పట్టణ కార్యదర్శి గుండ చంద్ర మాణిక్యం,మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,మేకలరాజేశం, జిల్లా సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, ఆడెపు రాజమౌళి, ఎల్తూరి శంకర్, రత్నం రాజం, స్వామిదాస్, బొంకూరి రామచందర్, కే. రాజేష్, ఎల్కుర్తి వెంకటేష్, మామిడి బాలాజీ, రాయమల్లు, మల్లన్న, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత సర్పంచ్ అంజయ్యకు ఆత్మీయ సన్మానం



కోరుట్ల, మే 20 (ప్రజాపాలన ప్రతినిధి):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత రత్న అవార్డు గ్రహీత కల్లూరు సర్పంచ్ అంజయ్యను కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎంపీపి. తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దళితుల అభ్యున్నతి కోసం అనేక రకాల సేవలు అందించిన అంజయ్య కు ఈ అవార్డు రావడం ఎంతో గర్వ కారణమని అన్నారు. ఇలాంటి అభినందనలు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఆనంతరం వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు యువకులు కలిసి అంజయ్య ను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, సింగిల్విండో అధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సుభాష్ రెడ్డి, రాజ నర్సయ్య, ముత్తయ్య, సురేష్ గౌడ్, గడ్డి గోపుల గోపాల్, తోట లింగారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖయ్యూం, మహ తేజ, అరవింద్, శేఖర్ మనోజ్, కృష్ణ, ఎండి వాజిద్ పాల్గొన్నారు.

## నేటి నుండి పల్లె పల్లెలో రైతు రచ్చబండ

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 20 మే ప్రజాపాలన : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కమార్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మొన్న జరిగిన వరంగల్ సభలో ఇచ్చిన హామీలను ప్రజలలోకి తీసుకుపోతామని,12 ఏళ్ళ వయసు నుంచి మరణించే వారి వరకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తామన్నారు. తెలంగాణ అంతట ఈ రచ్చబండ కార్యక్రమాన్ని తీసుకుపోతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పారు. కౌలు రైతులకు ఎకరాకు రూ.15,000 అలాగే భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12000 అందిస్తామన్నారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ ను వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను క్రయ విక్రయాలు జరుపుకునే అవకాశం కల్పిస్తామని సభలో రాహుల్ గాంధీ తెలిపినట్లు గుర్తుచేశారు.జిల్లాలో మూసివున్న షుగర్ ఫ్యాక్టరీలను మళ్ళీ ప్రారంభిస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ప్రాణహిత చేవెళ్ల,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను మళ్ళీ రిఓపెన్ చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రకళ,పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, చామల రఘుపతి రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ కమల్ రెడ్డి జెడ్పిటిసి మాజీ చైర్మన్ మైపాల్ రెడ్డి అవుటి రాజశేఖర్ తదితర నాయకులు ఉన్నారు.

## గుంతలు తవ్వారు.. పూడ్చడం మరిచారు..



బెల్లంపల్లి మే 20 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని పలు కాలనీల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పైపులైన్లు వేసే క్రమంలో ఎంతో నాణ్యత గా ఉన్న, బిటి రోడ్లను తవ్వి నాశనం చేశారని, నెలలు గడుస్తున్నా వాటిని పునర్నిర్మించటం లో కాంట్రాక్టర్లు గానీ, మున్సిపల్ అధికారులు గాని, పట్టించుకోక పోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక కన్నాల బస్తీ మధునన్న నగర్ లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన ఇటీవల మెగా కంపెనీ వారు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడం వల్ల నాశనం అయిపోయిన బీటీ రోడ్డును పునర్నిర్మించక పోవడం వల్ల, స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాములకు వెళ్ళే భారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దుమ్ము ధూళి రేగుతూ స్థానిక నివాసాల్లోకి, దుమ్ము చేరుతూ, శ్వాసకోశ వ్యాధులకు గురవుతూ స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా అదే రోడ్డుపైన " వై ఫై" కనెక్షన్ కోసమంటూ కేబులు వేయటానికని గుంతలు తవ్వారని, నెలలు గడుస్తున్నా ,కేబుల్ వేయడం లేదు, గుంతలను పూడ్చడం లేదని, గుంతలను నడిరోడ్డు పైన త్రవ్వి అలాగే ఉంచడం వల్ల, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రాత్రి వేళల్లో ఆ గుంటల్లో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, వెంటనే గుంతలను పూడ్చి వేయాలని, ఒకటో వార్డు లోని మధునన్న నగర్ ప్రజలు వాపోతున్నారు,పాడైపోయిన రోడ్ల నిర్మాణం కోసం మరియు గుంతలను పూడ్చే విషయమై, స్థానిక వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ కు పలు సార్లు విజ్ఞప్తి చేసిన, చూస్తాం ,చేస్తామని అంటున్నారే తప్ప, పనులు చేయడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, సంబంధిత కాంట్రాక్టర్ల గాని, మున్సిపల్ కమిషనర్ గాని, పట్టించుకొని నూతన రోడ్డు నిర్మించి, గుంతలను పూడ్చాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

మధిర మే 19 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం విలేకరుల సమావేశంలో లోనిరుద్యోగ భృతి గంగలోకిఎన్నికల హామీ తుంగలోకినిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్నిరుద్యోగ భృతి బదులు ఉపాధిహామీ జాబ్ కార్డులుబొగస్ నోటిఫికేషన్లు-బూటకపు మాటలువిలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కటిఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ నోటిఫికేషన్లు, బూటకపు మాటలతో, నిరుద్యోగ భృతిని గంగలో కలిపి,ఎన్నికల హామీని తుంగలోకి తొక్కిందని సీఎల్పీ నేత,మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గురువారం నాడు ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులను, నిరుద్యోగులను



మభ్య పెడుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఫీజ్ రియంబర్స్మెంట్ ద్వారా లక్షల మంది నిరుపేద విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశం కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపిందని గుర్తు చేశారు.ప్రస్తుత కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి, వందరోజుల ఉపాధి హామీ జాబ్ కార్డులను ఇస్తుందని ఎద్దేవా చేశారు.ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదువుకున్న యువకులు ఉపాధి పనులకు వెళ్తున్నారని, ఉద్యోగాలు లేక,బయటి పనులు చేయలేక యువత మానసికంగా కృంగిపోతున్నారని, ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటని తక్షణమే నిరుద్యోగ భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో వారే కేసీఆర్ కి బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలును ఆలస్యం చేయకుండా,అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ వ్యవస్థలను, ఆస్తులను,సంపదలను బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగాన్ని,ప్రైవేట్ రంగాన్ని సమతుల్యం చేయాలని, దేశానికి ఆస్తులు సృష్టించకుండా ,దేశాన్ని కూడా అమ్మేలా బీజేపీ చూస్తున్నదని విమర్శించారు.ఆహార ధాన్యాలు పండించే రైతులకు మద్దతు ధర,ఇన్పుట్ సబ్సిడీని ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. వృద్ధాప్య,వితంతువులకు ఆసరాను కల్పించకుండా, టిఆర్ఎస్ ప్రభుత్వం వారి ఉసురుపోసుకుంటున్నదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లోపాయ కారి ఒప్పందం చేసుకొని పరస్పర విమర్శలు చేసుకుంటూ సరికొత్త డ్రామాలకు తెరతీసారని,ఈ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని,రెండు ప్రభుత్వాలకు సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారాని తెలిపారు. నియోజకవర్గంలో ఎర్రుపాలెం మండలం నుండే రైతు డిక్లరేషను ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనువెూలు కృష్ణారావు,కడియం శ్రీనివాసరావు,శీలం శ్రీనివాసరెడ్డి,కంచర్ల వెంకట నర్సయ్య,శీలం నర్సిరెడ్డి,షేక్ ఇస్మాయిల్,జానీబాష,దేవరకొండ శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబ ఆడపిల్లల పెళ్లికి ఆర్ధిక సహాయం అందజేసిన రాం బ్రదర్స్



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలము లోని ఎల్లమ్మతండా గ్రామములో శుక్రవారం రోజు రాంబ్రదర్స్ ఫౌండేషన్ ద్వారా అమ్మాయి పెళ్లి కనుకగా నవ సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు %ఽ% రాంబ్రదర్స్ ఫౌండేషన్ ఫౌండర్ – దేవరాం నాయక్ సపావట్ ఆర్ధిక సహాయంగా ?5000/- చెక్కును మంగమ్మ మోతీలాల్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవరాం నాయక్ మాట్లాడుతూ రాంబ్రదర్స్ ఫౌండేషన్' ద్వారా గ్రామములోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని, గ్రామములో ప్రతి పేదింటి ఆడపిల్లల పెండ్లికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతో ఈ ఆర్ధిక సహాయాన్ని రాంబ్రదర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గన్య నాయక్, బాల్ దాస్ నాయక్,రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. లిబిఏరాంబ్రదర్స్‌బిలి

## ఎయిమ్స్‌పై కేంద్రం నిర్లక్ష్యం: హరీష్‌రావు

యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) నిర్వహణపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. శుక్రవారం బీబీనగర్ ఎయిమ్స్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎయిమ్స్ ఇచ్చి మూడేళ్లు అయినప్పటికీ, తట్టెడు మట్టి తీయలేదన్నారు. బీజేపీ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతల్లో కన్పించడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.45కోట్లతో నిర్మించి ఇచ్చిన భవనం తప్ప, నూతనంగా ఒక్కగదిని కూడా కొత్తగా నిర్మించలేదన్నారు. ఎయిమ్స్‌లో గతంలో నిమ్స్ అందించిన సేవలే ఇప్పటికే కొనసాగుతున్నాయని హరీష్‌రావు తెలిపారు.

## ఉద్యోగ మినహాయింపు నోటిఫికేషన్ పున: సమీక్షించాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు

**సుప్రీం కోర్టుకు ధన్యవాదములు**



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :ఉద్యోగ మినహాయింపు నోటిఫికేషన్‌ను పున సమీక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈరోజు సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర స్వాగతిస్తుంది.ఇండియన్ పోలీస్ సర్వీస్, ఇండియన్ రైల్వేలలో వికలాంగులకు ఉద్యోగ రిజర్వేషన్లలో మినహాయింపు అంశాన్ని పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రొటెక్షన్ ఫోర్స్ సర్వీస్, ఢిల్లీ, డామన్ దయ్యూ, దాద్రా మరియు నగర్ హవేలీ, అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు లక్షద్వీప్ పోలీస్ సర్వీస్,డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ఆగస్టు 2021 నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ నేషనల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ది రైట్స్ ఆఫ్ ది డిజేబుల్డ్ ఎన్ పి ఆర్ డి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై జస్టిస్ ఖాన్విల్కర్, అభయ్ ఓకా మరియు జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వు జారీ చేసింది. వికలాంగుల హక్కుల చట్టం, 2016 ద్వారా నిర్దేశించబడిన ఉద్యోగాలలో రిజర్వేషన్ల పరిధి నుండి ఈ సేవలను మినహాయించిన వికలాంగులు .ఈ సేవలకు వికలాంగులను రిక్రూట్ చేసుకోకుండా పూర్తిగా పోరాట స్వభావం ఉన్న పోస్టులలో కూడా మినహాయింపు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని మరియు సమానత్వం మరియు రహితంగా ఉన్నఆర్ పి డి చట్టం యొక్క స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉందని ఎం పి ఆర్ డి పోరాడింది ఎన్‌పిఆర్‌డి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అరవింద్ పి దాతర్, భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఈ కేంద్ర పోలీసు బలగాల్లో యాసిడ్ దాడులకు గురై వికలాంగుల అనుకూలత గురించి మాత్రమే చర్చించిందని వాదించారు. నిపుణుల కమిటీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, వికలాంగుల చేరికకు అనుకూలంగా కొన్ని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని ఆయన వాదించారు. వికలాంగులకు ఉపాధి కల్పిస్తున్న వివిధ దేశాలకు చెందిన పోలీసులు మరియు సాయుధ బలగాల నుండి అనేక ఉదాహరణలను కూడా ఆయన ఉదహరించారు.తన ముందు ఉంచిన వాదనలు మరియు వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, వివరణాత్మక నోట్‌ను సమర్పించడానికి అనుమతించబడిన పిటిషనర్ (ఎన్‌పిఆర్‌డి) అన్ని సమర్పణలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిపుణుల కమిటీ ఈ అంశాన్ని పునఃపరిశీలిస్తుందని ఈ రోజు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో ఆదేశించింది. నిపుణుల కమిటీ ఇతర దేశాలు ఏర్పాటు చేసిన పూర్వాపరాలతో సహా మొత్తం పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటుంది.పిటిషనర్ సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మినహాయింపు విధానాన్ని పునఃపరిశీలిస్తామని న్యాయస్థానానికి న్యాయంగా సమర్పించి, హామీ ఇచ్చిన భారత అటార్నీ జనరల్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.సీనియర్ న్యాయవాది శ్రీ అరవింద్ దాతర్‌తో పాటు అడ్వకేట్ కోట్ల హర్షవర్ధన్, విశాఖ గుప్తా, ఐశ్వర్య జైన్ మరియు రాహుల్ ఉన్నికృష్ణన్‌లకు లాజిస్టికల్ మరియు రీసెర్చ్ సపోర్టును అందించినందుకు ఎం టీ ఆర్ డి మరియు మా అడ్వకేట్ ఆన్ రికార్డ్ శ్రీ అమిత్ అగర్వాల్‌లకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక , రంగారెడ్డి జిల్లా కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తోంది. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి భుజంగరెడ్డి, రంగరెడ్డి జిల్లా కార్యదర్శి జేర్కొని రాజు, రంగరెడ్డి జిల్లా కోశాధికారి దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా కమిటీ .

## రాజీవ్ స్వగృహ స్థలంలో జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించాలి: సిపిఐ డిమాండ్

కరీంనగర్,మే 20 ప్రజాపాలన ప్రతినిధి :రాజీవ్ స్వగృహ భూములలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ మండల కార్యదర్శి తిరుపతి ఆధ్వర్యంలో కార్యకర్తలు తిమ్మాపూర్ మండల థహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని 90 ఎకరాల రాజీవ్ స్వగృహ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటం జరుగుతుంది కావున తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన టువంటి జర్నలిస్టులు అలాగే కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎన్నో సేవలు చేసినటువంటి జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ ఆశేన్చాలమైన సేవలు చేస్తున్నారు కావున అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ తిమ్మాపూర్ మండల సమితి పక్షాన పక్షాన తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మొగిలి పాలెం గ్రామ శాఖ కార్యదర్శి సాయిల్ల తిరుపతి పొలం పల్లి గ్రామ శాఖ కార్యదర్శి మేకల శ్రీనివాస్ నాయకులు ముత్తయ్య స్వామి గుంటి కొమురయ్య ఉప్పరపు తిరుపతి రాజు ఎల్లయ్య లు పాల్గొనడం జరిగింది

## "చిన్న కొర్రాజుల స్వామి జాతరలో పాలొన్న యంపీపి"



అశ్వారావుపేట(ప్రజాపాలన ప్రతినిధి)అశ్వారావుపేట మండలపరిధిలోని వేదాంతపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ చిన్న కొర్రాజుల స్వామి జాతర మహొత్సవంలో భాగంగా గురువారం ఉదయం చంద్ర పట్నం, సూర్యపట్నం, మైల పట్నం అనే కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా యంపీపి జల్లిపల్లి శ్రీ రామ్మూర్తి మాట్లాడుతూ సూర్య,చంద్ర, మైల పట్నంలు అనగా శ్రీ శ్రీ శ్రీ చిన్న కొర్రాజుల స్వామికి స్నానం చేయించడం జరుగుతుందని,మూడు పర్యాయాలు సూర్య,చంద్ర, మైల పట్నాలు పేరుతో ముగ్గు వేసి స్వామి వారిని అందులో కూర్చోబెట్టి బండారు వేసిన నీలతో స్వామి వారికీ పోయడం జరుగుతుందని,అప్పుడు భక్తులు స్వామి వారిని తాకిని చినుకు వారి పై పడితే అదృష్టంగా భావిస్తారని దాని ద్వారా పుణ్యం దక్కుతుందని వారి తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ శోమిని శివప్రసాద్ , ఎంపీటీసీ కొరసిక రామకృష్ణ, ఉప సర్పంచ్ శ్రీకాళహస్తి,టిఆర్ఎస్ నాయకులు వీర్రాజు,పంచాయతీ కార్యదర్శి యాకుబ్ అలీ,టిఆర్ఎస్ నాయకులు,వేదాంతపురం గ్రామస్తులు,వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| కోట శివకుమార్ | - | లక్సిట్టపేట | - | 9849451367 |


## హెూం కంపోస్ట్ ప్లాస్టిక్ బకెట్స్ ను పంపిణీ చేసిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, మే20 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లో ఇంటింటికి హెూం కంపోస్ట్ ఎరువు తయారు చేయుటకు ప్లాస్టిక్ బకెట్స్ ను స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో డివిజన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. డివిజన్లో కొత్తగా వేయించిన ఐదు విద్యుత్ స్తంభాలకు వీధి లైట్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఆదిత్య మోహన్ ,మహేష్, రఘురాములు , శేశిధర్,నందిని ,లక్ష్మి, మరియు వార్డ్ జవాన్ రవి పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ





ఇబ్రహీంపట్నం, మే 20 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో, సోమవారం నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థిని విద్యార్థులుకు ముప్పై మూడు మందికి భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిషాంత్, కార్తికేయ, పరీక్ష ప్యాడ్, జామెట్రీ, బాక్స్, పెన్స్, అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోజకులై తాను చదువుకున్న పాటశాలకు తిరిగి సహాయ పడడం ద్వారా వారు దేశ సేవ చేసిన వారు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, నాయకులు దొంతుల తుక్కారం, ఇబ్రహీంపట్నం మండల బీజేపీ నాయకులు, జలంధర్,శ్రీనివాస్, హిందూ వాహిని అధ్యక్షుడు శంకర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

***మిట్టపెల్లి రాజ మల్లయ్య, ఈశ్వరమ్మ కుటుంబం:***

నేను పని చేస్తున్న బీడీ కంపెనీ దంపతులు మిట్టపెల్లి రాజమల్లయ్య, ఈశ్వరమ్మ వారి ఐదవ బిడ్డ సత్తెమ్మను ఇద్దామని ప్రపోజ్ చేశారు. జగిత్యాలనుండి అమ్మ వచ్చింది. వారితో మాట్లాడింది. వారి ఇంటి పేరు మిట్టపెల్లి. మా ఇంటి పేరు కూడా మిట్టపెల్లి. వారి కుదురు కోరుట్ల. మా కుదురు కూడా కోరుట్ల. వారికి నల్లదారం నిషిద్ధం. మాకు నల్లదారం నిషిద్ధం. కనుక ఈ సంబంధం చేసుకోవటం మంచిది కాదని అనుకున్నారు.

మిట్టపెల్లి రాజమల్లయ్య, ఈశ్వరమ్మ దంపతులు బీడీల కంపెనీ నడిపించేవారు. వీరు కోరుట్లనుండి చేనేత సహకార సంఘంలో ఉద్యోగం రీత్యా ధర్మపురికి వచ్చారు. వీరు ధర్మపురికి ఎప్పుడు వచ్చి స్థిరపడ్డారో తెలియదు. నేను ధర్మపురికి వెళ్లేనాటికి ధర్మపురి రాయపట్నం రోడ్డును ఆనుకొని స్థిరమైన ఇల్లు కట్టుకొని బీడీల కంపెనీ నిర్వహిస్తున్నారు.

మిట్టపెల్లి సత్తెమ్మను జగిత్యాలలో బూస గంగారాం దుకాణంలో జీతం ఉంటున్న సిరిపురం గంగాధర్‌కు ఇచ్చి 1973 ఫిబ్రవరిలో పెళ్ళి జరిపించారు. బూస గంగారామ్ పిల్లవాడు బుద్ధిమంతుడు అని, పైకి వస్తాడని ఒప్పించి స్వంత చిన్నమ్మ కూతురైన సత్తెమ్మను ఇచ్చి పెళ్ళి పెద్దగా నిలిచాడు. ఆ తర్వాత గంగాధర్‌తో బూస గంగారామ్ స్నేహితులు కలిసి ఫ్రెండ్స్ కిరాణా స్టోర్ అనే హోల్‌సేల్ షాపును పెట్టించారు. అందులో గంగాధర్ వర్కింగ్ పార్టనర్‌గా కాలక్రమంలో ఓనర్‌గా ఎదిగాడు.

వారి రెండో బిడ్డ జక్కని సుశీల, జక్కని శంకర్‌లు కొంతకాలం జాప్తాపురంలో బీడీ కంపెనీ నడిపించారు. వీరి స్వగ్రామం కోరుట్ల. జ్యోతిష్యం, భవిష్యవాణి చెప్తూ స్థిరపడ్డారు.

వీరి తర్వాత కొడుకు రామచంద్రం కస్తూరి చంద్రకళ (అమ్మాయి)తో వివాహం జరిగింది. నాలుగో సంతానం మూడో బిడ్డ శకుంతలను కోరుట్లకు చెందిన మేన సంబంధంగా తడక కిషన్‌తో వివాహం జరిగింది. ఐదో సంతానం నాలుగో బిడ్డ కళావతిని నాగునూరు గ్రామంలోని దాసరి శంకర్‌కు ఇచ్చారు.

పైనే చెప్పినట్టు ఆరో సంతానం ఐదో బిడ్డ సత్తెమ్మను జగిత్యాలకు చెందిన సిరిపురం గంగాధర్‌కు ఇచ్చారు. చిన్నబిడ్డ గున్ని (శాంత)ను దూస రంగయ్య, చేనేత సహకార సంఘంలో కలిసి పనిచేసిన సాన్నిహిత్యంతో వారి కొడుకు రాజేశ్వర్‌కిచ్చి పెళ్ళి చేశారు. రాజేశ్వర్ వేములవాడ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. శాంత కన్నా పెద్దవాడు. మిట్టపెల్లి గంగాధర్‌కు దేవాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాడు.

సంగనభట్ల నర్సయ్య లెక్చరర్‌గా పనిచేస్తూ ఎంఏ, ఎంఓఎల్ చేసి కాలేజి ప్రిన్సిపల్‌గా రిటైరయ్యారు. "దేశీ ఛందస్సు ప్రారంభ వికాస దశలు'' అనే అంశంపై పిహెచ్‌డి చేసి కోవెల సంపత్‌కుమారాచార్య, చేకూరి రామారావు వంటి వారి ప్రశంసలు అందుకున్నారు. మాకు సాయం కళాశాలలో జూనియర్ అయిన మంచాల గంగాధర్ ఎంట్రన్స్, డీఓఎల్, బీఓఎల్, చేసి ఆ తర్వాత కాకతీయ యూనివర్శిటీలో ఎంఏ చేసి తెలుగు పండిట్‌గా పనిచేస్తూ తెలుగులో విప్లవ కవిత్వంపై పిహెచ్‌డి చేసి వరవరరావు వంటి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. మాకు చదువు చెప్పిన చందుపట్ల జనార్ధనరెడ్డి తర్వాత కాలంలో చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్‌గా పని చేశారు. మాతో కలిసి కవి సమ్మేళనాలలో పాల్గొన్న జయధీర్ తిరుమలరావు తెలుగు అకాడమీలో చేరి ప్రాచ్య లిఖిత బాండాగారం డైరెక్టర్‌గా పనిచేసి తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులుగా కొనసాగారు. ఆనాటి ఆర్ట్ టీచర్ ఆగాచార్య 1970లలోనే దిన, వారపత్రికలకు పంపిన చిత్రాలు అచ్చువుతుంటే, చూసి ఆనందించేవాళ్ళం. మా కవితలు అచ్చుకాకపోవడం బాధనిపించేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ఘనంగా గంగా దేవి విగ్రహ ప్రతిష్టాపన



మంచిర్యాల బ్యూరో, మే20, ప్రజాపాలన:పాత మంచిర్యాల గోదావరి ఒడ్డున గత మూడు రోజులుగా గంగాదేవి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం గంగా దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నే న్నెల నరసయ్య మాట్లాడుతూ తమ కులదైవమైన అటువంటి గంగాదేవి నీ ప్రతిష్టించడం చాలా సంతోష కరమైన విషయం అని ఇదే ఐక్యత తోటి గంగపుత్రుల అందరూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆదివారం నిర్వహించే బోనాల పండుగను గంగ పుత్రులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు నడిపల్లి దివాకర్ రావు మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ గంగపుత్ర సంఘం పట్టణ అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ యువజన అధ్యక్షులు మ%శీ% చర్ల సదానందం, చందు , తిరుపతి, రవీందర్, రాజశేఖర్, గుమ్మల శ్రీనివాస్, గట్టయ్య, గుమ్మల రమేష్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా నియమించడం పట్ల మేము సైతం మున్నూరు కాపు సభ్యులు గాయత్రి రవిని కలిసిన ఖమ్మంజిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు



మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో భారీగా తరలివెళ్లిన మున్నూరు కాపు సభ్యులు గురువారం నాడు మన మున్నూరు కాపు బిడ్డ గాయత్రి రవి రాజ్యసభ సభ్యుల నియమించడం పట్లరాష్ట్ర మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు రవిచంద్ర గాయత్రి రవి కి రాజ్యసభ సభ్యుడు గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,వద్దిరాజు రవిచంద్ర గాయత్రి రవి ని కలవటానికి హైదరాబాద్ కు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకుడు ఆకుల గాంధీ నాయకత్వంలో ఏడు ఇన్నోవా కార్ల లో బయలుదేరిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకుడు శెట్టి రంగారావు, కలిశెట్టి విజయ్ కుమార్, మారిశెట్టి వెంకటేశ్వరరావు,ఆళ్ళ క్రిష్ణ, దేవిశెట్టి కృష్ణ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మాధురి మధు,కూరాకుల గోపి, పగడాల మంజుల, పసుపులేటి దేవేందర్, కొత్తా శీతరాములు, తాళ్ళూరి హనుమంతురావు, రిటైర్మెంట్ డి యస్ పి కె నర్సయ్య,వుండీల గంగాధర్, మాటేటి రవి, రామిశెట్టి విజేత, బాపట్ల మురళి,గుండ్లపల్లి శేషగిరిరావు,మూలగండ్ల శ్రీహరి, చెరుకూరి బిక్షమయ్య, చెరుకూరి రామయ్య, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ,గౌరయ్య,యాస రామారావు, పసుపులేటి సాయికిరణ్, పసుపులేటి కుమార్, పసుపులేటి గాంధీ,డేగల నరసింహారావు, ఉపాధ్యాయుల సూర్య ప్రకాశరావు,కనిశెట్టి నర్సయ్య,ఆకుతోట ఆదినారాయణ,డేగల హరిప్రసాద్, నర్సింగ్ రంగారావు, గౌరిశెట్టి వినోద్ కుమార్, తదితరులు వెళ్ళినారు అనంతరం. ఈరోజు మర్యాదపూర్వకంగా ర రాజ్యసభకు ఎన్నికైన గాయత్రి అన్నకు హైదరాబాద్ తన స్వగ్రామంలో ఇంటికివెళ్లి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం రాష్ట్ర మున్నూరు కాపుఅధ్యక్షుడు కొండ దేవయ్య కలిసి రాష్ట్ర అధ్యక్షులు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చిరువ్యాపార సంఘం అధ్యక్షులు మరియు స్నేహ ప్రజాపాలన విలేఖరి నాగేంద్ర శ్రీనివాస్ గాయత్రి రవిఅన్నకు అభినందనలు తెలుపుతూ శ్రీనివాస్.

## రైతుల భూముల రికార్డులు ధరణి పోర్టలో సరి చేసుకోవటానికి ఈ సేవల ద్వారా ప్రభుత్వం విపరీతంగా వసూలు చేసే చార్జీలు తగ్గించాలి



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం కేంద్రంలో మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డ్ కార్యక్రమంలో రైతుల భూమి వివరాలు చాలా వరకు రికార్డ్ లు తారుమారు కావటం రైతుల భూములు ఎకరాల కొద్ది ఆన్ లైన్లో నుండి తొలగించటం జరిగింది ఈ విషయం పై రైతులనుండి అఖిల పక్షం నేతల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపై వ్యతిరేకంగా పోరాటాలు చేయటంతో ప్రభుత్వం స్పందించి ఏడాది క్రితం భూములు రికార్డులు సారి చేసుకోవటానికి రైతులు 100రూపాయలు చెల్లించి ఈ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది చాలా మంది రైతులు ఈ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నారు అయిన ఇప్పట్టి వరకు ఏ ఒక్క రైతు రికార్డ్ సమస్య పరిష్కారం కాలేదు ఈ విషయం పై రైతుల నుండి వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రభుత్వం పై ఒత్తిడి పెరగటంతో ప్రభుత్వం మళ్ళీ స్పందించి ప్రభుత్వం ఖజానా నింపుకోవటానికి ఈ సేవ కేంద్రంలో రైతులు చెల్లించే దరఖాస్తు చార్జీ ఏడాది క్రితం 100రూపాయలు ఉన్న చార్జీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవటానికి 1011 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో రైతులు వెయ్యి రూపాయలు చెల్లించాలి అంటే నిరు పేద రైతులు నాన ఆందోళన చెందుతున్నారు గతంలో వంద రూపాయలు పెట్టి దరఖాస్తు చేసుకుంటే ఇప్పట్టి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పుడు 1011 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే మా సమస్యలు పరిష్కారం అవుతాయి అని ప్రభుత్వం పై నమ్మకం లేదుఅని రైతులు అంటున్నారు ఇప్పట్టికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విపరీతంగా పెంచిన ఈ సేవలో రైతులు దరఖాస్తు చేసుకునే చార్జీలు తగ్గించాలి రైతులు దరఖాస్తు చేసుకున్న ప్రతి సమస్య పరిష్కారం చేసి భూ రికార్డ్ లు పూర్తి స్థాయిలో ధరణి పోర్టలో నమోదు చేసేలా ప్రభుత్వ చర్యలు చేపట్టి ధరణి పోర్టల్ ఆన్ లైన్ పనులు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతులతో కలిసివైయస్సార్ తెలంగాణ పార్టీ తరుపున ఉద్యమం చేస్తాం అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలోసపవట్. రామారావు నాయక్ఎస్టీ సెల్ మండలం నాయకుడుసపవట్. పాండు. నాయక్జాటో తు. బాలు నాయక్ పాండు రైతులు తదితరులు పాల్గొన్నారు

## తుర్కకాషాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



ఇబ్రహీంపట్నం మార్చి 20 ప్రజాపాలన ప్రతినిధి :తుర్కకాశల సమస్యలను పరిష్కరించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. శుక్రవారం కొయ్యడ దగ్గరలో ఉన్న వారిని కలిసి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా సామాజికంగా విద్య అందక వారు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వారికి కనీసం రేషన్ కార్డులు ఆధార్ కార్డు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి అంగా ఉండాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే వారికి 25 లక్షల గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాక్షికంగా కాలు చేయి విరిగితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గుట్టపైన పూర్తి హక్కులు ఇవ్వాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం వారికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కోరారు. వారికి ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేయాలన్నారు. వారికి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఇల్లు లేనివారికి డబల్ బెడ్ రూమ్ లో ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో హుస్సేన్,మద్దుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరపు పుల్లారావు జ్ఞాపకార్థం" ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమం నందు అన్నదాన వితరణ



మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాల్టీ పరిధిలో శుక్రవారం నాడు ఆర్కే ఫౌండేషన్ రెడ్డి గార్డెన్అనాధాశ్రమంలో వృద్దులు, వికలాంగులు, మతిస్థిమితం లేని, అభాగ్యులకు, మైలవరపు పుల్లారావు జ్ఞాపకార్థం వారి సతీమణి లక్ష్మీ సుజాత, కుమారుడు జోషిత్ వారి ఆర్థిక సహకారంతో అన్న దానం వితరణ చేసినారుఈ సందర్భంగా పెద్దలు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహ అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు లహ మాట్లాడుతూ వృద్ధులకు అభాగ్యులకు పిడికెడు అన్నం పెట్టి వారిని సంతృప్తి పరచటంలో ఉన్న సంతోషం విలువ కట్టలేనిదని తెలిపారు ఈ కార్యక్రమంలో మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, వందనపు శ్రీనివాసరావు, షేక్ జాంగిర్ చల్లా సత్యనారాయణ దాచేపల్లి రాము, మరియు సిబ్బంది నిర్వాహకులు రామకృష్ణ పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీపీకి సన్మానం



లక్షెటిపేట , మే20, ప్రజాపాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా లక్షెటిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ హాలులో నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా ఎంపికపైన జి.పద్మ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పద్మను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు వృత్తి ధర్మాన్ని పాటించి న్యాయం వైపు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రదీప్ కుమార్ కోశాధికారి అఫ్జల్ భియాబాని న్యాయవాదులు కొమ్మిరెడ్డి సత్తన్న చుంచు తిరుపతి స్వామి తిప్పని రవికుమార్ వేల్పుల సత్యం మేదరి పాల్సన్ ఎస్. కె.తాజోద్దిన్ రెడ్డిమల్ల ప్రకాశం కుడెల్లి అశోక్ మంచాల సదాశివ చాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## వేణుగోపాలస్వామి పాలకవర్గంప్రమాణ స్వీకారం



మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి పరిధిలో శుక్రవారం నాడు చెరుకుమల్లి వారి వీధిలో వున్న శ్రీ వేణుగోపాలస్వామి గీతామందిరం దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈరోజు ఉదయం దేవాలయ ప్రాంగణములో జరిగినది. వర్తకసంఘం శ్రీ వేంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు వేముల తిరుపతి రావు నూతన పాలకవర్గంతో ప్రమాణము చేయించారు. పాలకవర్గ అధ్యక్షులుగా కర్లపూడి వాసు, ప్రధాన కార్యదర్శిగా గొండేల సూర్యప్రకాశరావు, కోశాధికారిగా వేమూరి సునీల్ కుమార్, ఉపాధ్యక్షులుగా కోమటీడి శ్రీనివాసరావు, భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, మహంకాళి రామకృష్ణ తిలక్, గోనుగుంట్ల వెంకట మాణిక్యాలరావు, గుర్రం శివప్రసాద్ సంయుక్త కార్యదర్శిగా గూడెల్లి సత్యనారాయణ గౌరవ సలహాదారులుగా వేముల ఆంజనేయులు, కపిలవాయి జగన్మోహన్ రావు, ముత్తవరపు వెంకటేశ్వరరావు మహిళా కార్యవర్గ సభ్యులుగా పెరుమాళ్ల దుర్గారాణి, ఈదర కళ్యాణి కార్యవర్గ సభ్యులుగా కళ్యాణపు సుబ్బారావు, బొగ్గవరపు గణేష్, జమ్ముల వెంకటరావు, వెంకట నారాయణ తదితరులు ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో ఇరుకుళ్ళ లక్ష్మీనరసింహారావు, పల్లపోతు ప్రసాదు, చెరుకుమల్లి విజయకుమార్, కుంచం కృష్ణారావు, ముత్తవరపు నాగేశ్వరరావు, డోగుపర్తి సత్యంబాబు, కాజా శ్రీనివాసరావు, పరాంకుశం శ్రీనివాసరావు, నేరెళ్ళ శ్రీనివాసరావు, చిట్టేల శేషు, చెరుకూరి కృష్ణారావు, పావులూరి వెంకట్, కొంగర యలమందరావు తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శీలం వెంటరెడ్డి రూ.50,116/- కోమటీడి శ్రీనివాసరావు 25,116/- స్విమ్మర్ చెరుకూరి కృష్ణారావు 5,116/- దేవాలయ పునర్ నిర్మాణానికి తమవంతు విరాళము ప్రకటించారు. తదనంతరము స్వామి వారి ప్రసాదం పులిహోర, చక్రపొంగలి దేవాలయ అర్చకులు శ్రీమాన్ రాయప్రోలు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో వితరణ చేసారు.

## కోర్టులో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలి



మధిర మే 20 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోశుక్రవారం నాడు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు కోర్టు న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసి కోర్టులో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా ఈ సందర్భంగా కోర్టు బిల్డింగ్ భవనాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,. మోహన్దాస్, గోపాల్ ,వాసంశెట్టి కోటేశ్వరరావు, జగన్మోహన్ రావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం ,నంబూరు జనార్దన్ రావు, జ్ఞానేశ్ ,గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## భీమ్లాని బీట్ చేసిన బంగార్రాజు





బాక్సాఫీస్ కలెక్షన్ లే కాదు ఇప్పుడు టీజర్ ట్రైలర్ సాంగ్స్ యూట్యూబ్ లో సాధించే వ్యూస్ ని కూడా రికార్డులు లెక్కలు వేస్తూ ఫ్యాన్స్ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్స్ హడావిడి చేస్తున్నారు. ఈ మధ్య ఇది ట్రెండ్ గా కూడా మారింది. వసూళ్లే కాకుండా ఇలా వ్యూస్ ని కూడా లెక్కేస్తూ అదే రికార్డుగా చెబుతూ ప్రత్యేకంగా పోస్టర్లని కూడా రిలీజ్ చేస్తున్నారు. దీనికి భారీగానే ఖర్చు చేస్తున్నారు కూడా. ఇదే తరహాలో ఇప్పుడు సినిమా థియేట్రికల్ రన్ పూర్తయి టెలివిజన్ లో స్ట్రీమింగ్ అయినా దాని లెక్కలు కూడా ప్రత్యేకంగా చూస్తున్నారు.ప్రచారం చేస్తున్నారు. టీఆర్పీ రేటింగ్ కూడా ఇప్పుడు స్టార్స్ సినిమాలకు కీలకంగా మారుతోంది. దీన్ని కూడా లెక్కల్లోకి తీసుకుంటుండటంతో ఫ్యాన్స్ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్స్ టీఆర్పీ రేటింగ్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. బుల్లితెర స్ట్రీమింగ్ విషయంలో ఒక్కో సినిమా సాధించే టీఆర్పీ రేటింగ్స్ ని కూడా గత కొంత కాలంగా రికార్డులుగా లెక్కలు కడుతున్నారు. ఇక రీసెంట్ గా థియేటర్లలో విడుదలై భారీ విజయాల్ని సొంతం చేసుకున్న సినిమాల టీఆర్పీ రేటింగ్ లెక్కలపై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. ఈ రేసులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లానాయక్'ని బీట్ చేసి ముందు వరుసలో నిలిచింది అక్కినేని వారి 'బంగార్రాజు'. సంక్రాంతి బరిలో కింగ్ నాగార్జున అక్కినేని నాగచైతన్య కలిసి నటించిన చిత్రం 'బంగార్రాజు'. భారీ చిత్రాలేవీ పోటీలో లేకపోయినా ఈ మూవీ భారీ స్థాయిలో మాత్రం ప్రభావాన్ని చూపించలేకపోయింది. కానీ టీఆర్పీ రేటింగ్ విషయంలో మాత్రం సత్తాని చాటింది. ఇటీవల జీ తెలుగులో ప్రీమియర్ అయిన ఈ మూవీ 14రేటింగ్ ని సొంతం చేసుకుని ఆశ్చర్యపరిచింది. ఇక భారీ అంచనాల మధ్య ఫిబ్రవరి 25న విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న 'భీమ్లానాయక్' తీవ్రంగా నిరాశ పరిచింది. వెండితెరపై హల్ చల్ చేసిన ఈ సినిమా బుల్లితెరపై రికార్డు స్థాయి రేటింగ్ తో ట్రెండ్ సెట్ చేస్తుందని ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే వారి అంచనాలని తలకిందులు చేస్తూ 'భీమ్లానాయక్' కేవలం 9.06 రేటింగ్ తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ స్థాయిలో 'భీమ్లానాయక్' వెనుకబడిపోవడానికి ప్రధాన కారణం అప్పటికే ఓటీటీలో రావడంతో ఈ సినిమాపై చాలా మంది టీవీ ప్రేక్షకులు ఆసక్తిని చూపించలేకపోయారు. దీంతో 9.06 రేటింగ్ తో 'భీమ్లానాయక్' సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల ప్రీమియర్ అయిన నందమూరి బాలకృష్ణ 'అఖండ' టీఆర్పీ రేటింగ్ లోనూ అదే దూకుడుని చూపించింది. 13.31 రేటింగ్ తో 'బంగార్రాజు' తరువాత నిలచింది. బోయపాటి శ్రీను డైరెక్ట్ చేసిన ఈ మూవీ గత ఏడాది డిసెంబర్ లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఇక సిద్ధూ జొన్నలగడ్డ నటించిన 'డీజే టిల్లు' థియేటర్లలో హవాని చూపించింది. బుల్లితెర టీఆర్పీ రేటింగ్ విషయంలోనూ అదే పంథాని అనుసరించి 10.83 రేటింగ్ ని సొంతం చేసుకుని పవన్ ఫ్యాన్స్ కి షాకిచ్చింది. అఖిల్ నటించిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' మూవీ కూడా 'భీమ్లానాయక్' ని మించి 9.30 రేటింగ్ ని రాబట్టడం విశేషం.

## "శేఖర్": కొన్ని చోట్ల ఆకట్టుకునే సస్పెన్స్ థ్రిల్లర్!

జీవితా రాజశేఖర్ దర్శకత్వంలో డా. రాజశేఖర్ హీరోగా బీరం సుధాకర్ రెడ్డి, శివాని రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్, వెంకట శ్రీనివాస్ బొగ్గరం సంయుక్తంగా నిర్మించిన సినిమా శేఖర్. కాగా ఈ రోజు రిలీజ్ అయిన ఈ చిత్రం ఎలా ఉందో సమీక్షలోకి వెళ్లి చూద్దాం.




కథ:

శేఖర్ (రాజశేఖర్) వాలంటరీ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ లో కేసులను ఛేధించడంలో శేఖర్ మంచి ఎక్స్ పర్ట్. అయితే, పర్సనల్ లైఫ్ లో జరిగిన కొన్ని బాధాకరమైన సంఘటనల కారణంగా శేఖర్ మత్తుకు అలవాటు పడి నిర్లక్ష్యంగా ఉంటాడు. ఐతే, ఒకరోజు శేఖర్ మాజీ భార్య ఇందుకు యాక్సిడెంట్ అవుతుంది. సిటీ ఆసుపత్రిలో ఆమె చనిపోతుంది. గతంలో ఇదే హాస్పిటల్ లో తన కూతురు గీత (శివాని రాజశేఖర్ ) కూడా సేమ్ ఇలాగే చనిపోతుంది. దాంతో శేఖర్ కి వారి చావుల పై అనుమానం కలుగుతుంది. శేఖర్ తన ఇన్వెస్టిగేషన్ ని ప్రారంభిస్తాడు. తన భార్య, కూతురు యాక్సిడెంట్ లో చనిపోలేదని, వారిని ఎవరో హత్య చేశారని తెలుసుకుంటాడు. ఈ హత్యల వెనుక ఎవరు ఉన్నారు ?చివరకు శేఖర్ వారి గురించి ప్రపంచానికి ఎలా తెలియజేశాడు ? ఈ క్రమంలో శేఖర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

రాజశేఖర్ వన్ మ్యాన్ షోతో నడిచిన ఈ సినిమాలో.. శేఖర్ పాత్రలో రాజశేఖర్ చక్కగా నటించాడు. ముఖ్యంగా తన బాడీ లాంగ్వేజ్ తో అలాగే, కొన్ని ఎమోషనల్ అండ్ సస్పెన్స్ సీక్వెన్స్ స్ లో రాజశేఖర్ చాలా బాగా నటించి మెప్పించాడు. ఇక హీరోయిన్ గా నటించిన జార్జ్ రెడ్డి ఫేమ్ ముస్కాన్ కి పెద్దగా నటించే స్కోప్ లేదు. అయితే ఉన్నంతలో ఆమె తన క్యూట్ లుక్స్ లో అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంది. కీలక పాత్రల్లో నటించిన ప్రకాష్ రాజ్, ఆత్మీయ రాజన్, బాగానే నటించారు. అలాగే గీత పాత్రలో నటించిన శివాని రాజశేఖర్ కూడా తన నటనతో ఆకట్టుకుంది. అభినవ్ గోమఠం, కన్నడ కిషోర్, సమీర్, భరణి శంకర్, రవి వర్మ, శ్రవణ్ రాఘవేంద్ర మరియు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగా నటించారు. ఇక జీవిత రాజశేఖర్ తీసుకున్న స్టోరీ లైన్, రాసుకున్న కొన్ని సస్పెన్స్ సీక్వెన్సెస్ బాగున్నాయి. ముఖ్యంగా సెకెండ్ హాఫ్ లో వచ్చే కొన్ని ఎమోషనల్ సీన్స్ ఆకట్టుకున్నాయి.

మైనస్ పాయింట్స్ :

ఇలాంటి సస్పెన్స్ ఎమోషనల్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్ తీసుకున్నపుడు ఆ కాన్సెప్ట్ కి తగ్గట్టు సినిమాని ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తూ రక్తి కట్టేలా సినిమా సాగితేనే.. ఆడియన్స్ ను ఆకట్టుకోగలం. అయితే, ఈ సినిమాలో అలాంటి అంశాలు ఉన్నప్పటికీ.. కొన్ని ఇన్సిడెంట్స్ మరీ సినిమాటిక్ గా అనిపిస్తాయి. అలాగే ఫస్ట్ హాఫ్ లో కొన్ని సన్నివేశాలు అంతగా ఆకట్టుకోవు. అయితే, దర్శకురాలు జీవిత సెకెండాఫ్ ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఇంట్రస్ట్ గా నడుపుదామని మంచి ప్రయత్నం అయితే చేశారు గాని, ఓవరాల్ కొన్ని చోట్ల లాజిక్స్ వదిలేశారు. దీనికి తోడు మెయిన్ గా సినిమాలో ఇంట్రసింగ్ ప్లేను బిల్డ్ చేయలేకపోయారు. సినిమాలో మెయిన్ క్యారెక్టైజేషన్స్ ఇంకా ఎఫెక్టివ్ రాసుకోవాల్సింది. అలాగే హీరో క్యారెక్టర్ తాలూకు యాక్టివిటీస్ కూడా సినిమాకి మైనస్ అయ్యాయి. పైగా కొన్ని చోట్ల హీరో ట్రాక్ కూడా బలహీనంగా సాగుతోంది. ఇక కొన్ని సీన్స్ లో నాటకీయత ఎక్కువడంతో ఆ సీన్స్ సహజత్వం లోపించింది.

సాంకేతిక విభాగం :

టెక్నికల్ గా చూసుకుంటే సినిమాలో సాంకేతిక విభాగం వర్క్ బాగానే ఉంది. నేపథ్య సంగీతం సినిమాకు ప్లస్ అయింది. అదే విధంగా సినిమాటోగ్రఫీ సినిమాకే హైలెట్ గా నిలుస్తోంది. కొన్ని కీలక సన్నివేశాల్లో కెమెరామెన్ పనితనం చాలా బాగుంది. సినిమాలోని నిర్మాతలు పాటించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. అయితే దర్శకురాలు జీవిత ఆకట్టుకునే ఉత్కంఠభరితమైన కథనాన్ని రాసుకుని ఉండి ఉంటే ఇంకా బాగుండేది.

తీర్పు :

మెడికల్ క్రైమ్ పై వచ్చిన ఈ శేఖర్ మూవీ కొన్ని చోట్ల ఆకట్టుకుంది. అలాగే ఈ సస్పెన్స్ మెడికల్ క్రైమ్ థ్రిల్లర్ లో కొన్ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు కొన్ని సస్పెన్స్ సీన్స్ బాగున్నాయి. అయితే, కొన్ని చోట్ల లాజిక్స్ మిస్ అవ్వడం, అలాగే కొన్ని సీన్స్ లో ట్రీట్మెంట్ తో పాటు మెయిన్ క్యారెక్టైజేషన్స్ బలహీనంగా ఉండటం వంటి అంశాలు సినిమాకి మైనస్ పాయింట్స్ గా నిలుస్తాయి. అయితే సినిమాలో రాజశేఖర్ నటన, ఎమోషన్స్ చాలా బాగున్నాయి. ఓవరాల్ గా ఎమోషనల్ సస్పెన్స్ డ్రామాలను ఇష్టపడే వారికి ఈ సినిమాలో కొన్ని అంశాలు కనెక్ట్ అవుతాయి.

## "ఎన్టీఆర్ 31" నుండి అప్డేట్ కి టైమ్ ఫిక్స్!



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ని అందజేసింది. ఈరోజు మధ్యాహ్నం 12:06 గంటలకు ఎన్టీఆర్ 31 పేరుతో తారక్ చేయబోయే సినిమా గురించిన అప్డేట్‌ను విడుదల చేస్తామని ప్రొడక్షన్ హౌస్ ప్రకటించింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రాన్ని కూడా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. అప్‌డేట్‌తో సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

## కేన్స్ వేదికపై దీపిక సంకల్పం సాధ్యమేనా?



బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణే స్టార్ స్టేటస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టాప్ హీరోయిన్లలో దీపిక ఒకరు. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ దీపిక సత్తా చాటుతుంది. హాలీవుడ్ లో సైతం ఎంట్రీ ఇచ్చింది. అంతర్జాతీయ వేదికలపైనా ఛాన్స్ దొరికినప్పుడల్లా తన మార్క్ స్పీచ్ తో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం 75వ కేన్స్ ఫిలిం పెస్టివల్స్ కి భారత్ తరుపున జ్యూరీ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తుంది. తాజాగా ఈవేడుకల్లో దీపిక ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇండియన్ సినిమా మొత్తాన్ని ఒకేతాటిపై తీసుకొచ్చి ప్రపంచ స్థాయిలో భారతీయ సినిమా సత్తా చాటేలా మాట్లాడింది. ప్రస్తుతం ఇండియన్ సినిమా అంతా ఏకమైంది. ఇంతకు ముందు బాలీవుడ్..టాలీవుడ్.. కోలీవుడ్.. మాలీవుడ్..శాండిల్ వుడ్ అని సపరేట్ గా ఉండేది. కానీ ఇప్పుడు అన్ని ఉడ్ లు కలిసి పాన్ ఇండియాగా అవతరించాయి. ప్రపంచ స్థాయిలో ఇండియన్ సినిమా సత్తా చాటడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇది మంచి పరిణామం అని వ్యాఖ్యానించింది. మరి దీపిక మాటల్లో వాస్తవమెంత? అన్నది విశ్లేషిస్తే దీపిక మాటల్లో కొంత వరకూ నిజముంది. తెలుగు సినిమా పాన్ ఇండియా కేటగిరీలో ఫేమస్ అవుతుంది. కేజీఎఫ్ హిట్ తో కన్నడ పరిశ్రమ జాతీయ స్థాయిలో ఫేమస్ అయింది. బాలీవుడ్ కంటెంట్ టాలీవుడ్ లో రీమేక్ అవుతుంది. ఇక్కడ కంటెంట్ అక్కడికి వెళ్తుంది. సౌత్ నుంచి కూడా ఇతర భాషల సినిమాలు అక్కడా..ఇక్కడా జంప్ అవుతున్నాయి. ఇతర భాషల నటులు అన్ని భాషల్లోనూ నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాలు గా ఏర్పాటైన తమిళనాడు..ఆంధ్రప్రదేశ్ మధ్య ఉన్న చిన్నపాటి భాషా పరొపొచ్చాలు తొలగిపోతున్నాయి. కోలీవుడ్ స్టార్లు తెలుగులో నటించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగు సినిమాలు తమిళ్ లో రిలీజ్ అవుతున్నాయి. ఇక హిందీ బెల్ట్ లో తెలుగు హీరోలు అంతే ఫేమస్ అవుతున్నారు. బాలీవుడ్ కి పోటీగా ఇతర భాషల సినిమాలు నిలుస్తున్నాయి. బాలీవుడ్ నుంచి ఓ వర్గం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ మెజార్టీ వర్గం టాలీవుడ్ సహా ఇతర భాషల్ని ప్రోత్సహిస్తుంది. ఇది శుభపరిణామం. దీపిక చేసిన వ్యాఖ్యలు వెనుక ఇలా ఎంతో మీనింగ్ ఉంది. అంతర్జాతీయ వేదికలపై అంతా కలిసి కట్టుగా ఉన్నామని చెప్పి దేశ ఔన్నత్యాన్ని పెంచింది. చిన్నపాటి విబేధాలున్నప్పటికీ పబ్లిక్ వేదికలపై అలాంటి వాటిని హైడ్ చేసి భారతీయ సినిమాని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేలా తాను చేయగల్గినంత చేస్తానని చెప్పకనే చెప్పింది. అయితే ఇలా దీపిక ఒక్కరే ఆలోచిస్తే సరిపోదు. అంతా కలిసి కట్టుగా నిర్ణయాలు తీసుకుని ఆ రకంగా ముందుకెళ్లినప్పుడు ప్రపంచ స్థాయిలో ఇండియన్ సినిమా ఫేమస్ అవుతుంది. హాలీవుడ్ తరహాలో ఇండియన్ సినిమాకి వరల్డ్ వైడ్ గా గుర్తింపు దక్కుతుంది. అప్పుడే కేన్స్ ఉత్సవాలు..ఆస్కార్ ఉత్సవాలు లాంటివి ఇండియన్ సినిమా నిర్వహించగలదు. మరి ఇది భారతీయ సినిమాకి సాధ్యమేనా? కాదా? అన్నది కాలవే నిర్ణయించాలి. చేస్తామని ప్రొడక్షన్ హౌస్ ప్రకటించింది.

## హీరో ఆది సాయికుమార్ 'క్రేజీ ఫెలో' ఫస్ట్ లుక్ వచ్చేసిందిగా..!




హీరో ఆది సాయికుమార్ నటిస్తున్న తాజా చిత్రం "క్రేజీ ఫెలో". ఫణికృష్ణ ఈ సినిమాతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో ఆదికి జోడీగా దిగంగన సూర్యవంశి, మిర్నా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతుంది. ఈ చిత్రానికి ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందిస్తుండగా, సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫర్?గా పని చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆది కూల్ లుక్‌లో కనిపిస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989